
వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 27, డిసెంబర్ 2024 16 పేజీలు

## శిథిలావస్థలో దాశరథి గ్రంథాలయం



చిన్నగూడూరు, డిసెంబర్26,ప్రభాతవార్త: తెలంగాణలో జన్మించిన గణనీయ వైతాళికులలో మహాకవి దాశరథి. తెలంగాణ విముక్తికై కారాగార శిక్ష అనుభవించి లక్ష్యాన్ని సాధించిన స్వాతంత్రోద్యమ కవి సింహం దాశరథి జన్మించిన గడ్డ చిన్నగూడూరు. ఆ గొప్ప కవి దాశరథి పేరుమీదుగా 2012లో దాశరథి గ్రంథాలయాన్ని ప్రారంభించారు.


14లో...

# మిర్చి రైతును పీడిస్తున్న తెగుళ్లు

మాయదారి పూతల పురుగు మళ్ళీ వచ్చిందిరో..!

ఎకరాకు రూ.లక్ష దాటిన పెట్టుబడి

ధర లేక విలవిలలాడుతున్న రైతులు



16 లో..

నర్సంపేట, డిసెంబర్ 26, ప్రభాతవార్త: ఎర్ర బంగారం పండిస్తే మా ఇంటు సిరులు కురుపిస్తుందనే ఆశతో ప్రతి యేడులాగా ఈ సంవత్సరం కూడా డివిజన్‌లోని రైతాంగం అధిక విస్తీర్ణంలో మిర్చిసాగు చేశారు. గత రెండు సంవత్సరాల నుంచి పూతల పురుగు(తామెర)తో రైతులు అల్లాడుతూనే ఉన్నారు. దీంతో మిర్చిపంట అంత తెగుళ్ల భారిన పడటంతో పంటలను రక్షించుకోవడానికి రైతులు పడరాని పాట్లు లేవు. ఎరువు, పురుగు మందులతో కలిపి ఇప్పటి వరకు ఒక ఎకరానికి పెట్టుబడి రూ.లక్ష దాటింది దిగుబడి మాత్రం అంతంత మాత్రమే వచ్చే అవకాశాలు ఉండటంతో పెట్టుబడి వస్తుందో రాదో అనే దిగాలుతో రైతులు పుట్టెదు దు:ఖాన్ని దిగమింగుతున్నారు. ప్రతి సంవత్సరం లాగానే ఖరీఫ్‌లో మిర్చినారు పోసి నారు మొదలుకొని దుక్కిదున్నడం మొక్కలు నాటడం ఆ మొక్కలను రక్షించుకునే ప్రయత్నంలో ఎరువులు, పురుగుమందులు వాడుతున్నారు.



2 లో..

## ఏకశిల కాలేజీకి నోటీసులు

సూసైడ్ చేసుకుంది పర్మిషన్ లేని కాలేజీ బిల్డింగ్ అట

పర్మిషన్ ఒక్కటే.. నడిపేది మూడు చోట్లనట

దామెరలో కాలేజీ నామమాత్రమే నట

హన్మకొండ బ్యూరో, ప్రభాతవార్త: డిసెంబరు26; హన్మకొండ జిల్లా కేంద్రంలోని డబ్బాల కేంద్రంలో ఏకశిలా బాలికల కాలేజీ లో మంగళవారం గుగులోత్ శ్రీదేవి ఆత్మ హత్య చేసుకున్న సంఘటన కు సంబంధించి కాలేజీ కి నోటీసులు జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ గోపాల్ నోటీసు ఇచ్చారు. గురువారం వార్త దినపత్రిక ప్రతినిధులతో డిఐఈఓ మాట్లాడారు.



2 లో..

## నిఘా నీడలో ఇంటర్ ప్రాక్టికల్స్

హన్మకొండ బ్యూరో, ప్రభాతవార్త: ప్రతి సంవత్సరం ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలు మాత్రమే సీసీ కెమెరాల నీడలో పకడ్బందీగా నిర్వహించేవారు. ప్రశ్న పత్రాలను కెమెరాల సమక్షంలో ఓపెన్ చేసేవారు. ఈ విద్యా సంవత్సరం ప్రయోగ పరీక్షలు కూడా నిఘా నీడలో నిర్వహించేలా ఇంటర్ బోర్డు అధికారులు నిర్ణయించారు.

సీసీ కెమెరాలు పర్యవేక్షణలో ప్రయోగ పరీక్షలు

ప్రశ్న పత్రాలపై క్యూఆర్ కోడ్

జిల్లా కేంద్రాలకు ప్రశ్నాపత్రాల బండిల్స్

లీకైతే గుర్తించేలా చర్యలు

పకడ్బందీగా పరీక్షల నిర్వహణకు చర్యలు

# ఏకశిల కాలేజీకి నోటీసులు

మొదటి పేజి తరువాయి..





ఆయన మాట్లాడుతూ ఆత్మహత్య సంఘటన గురించి కాలేజీ యాజమాన్యం ను వివరణ కోరినట్లు తెలిపారు. కాలేజీ కి పర్మిషన్ ఉందా లేదా అనేది ప్రాధాన్యం కాదు, విద్యార్థులు ర్యాంకు లు ప్రాధాన్యం కాదు ప్రాణాలు ముఖ్యం అని అన్నారు. పర్మిషన్ లేని కాలేజీ లు ఏమి ఉన్న మా దృష్టికి వస్తె చర్యలు తీసుకుంటామని అన్నారు. సూసైడ్ చేసుకుంది పర్మిషన్ లేని కాలేజీ అట... హన్మకొండ డబ్బాల కేంద్రంలో నడుస్తున్న 3 కాలేజీ బిల్డింగ్ లకు ఒక్క బిల్డింగ్ కు మాత్రమే పర్మిషన్ తీసుకున్నట్టు డి ఐ ఈ ఓ తెలిపారు. మేము మాత్రం ఒక్క కాలేజీ కె పర్మిషన్ ఇచ్చినట్టు సమాచారం వుందని అన్నారు. గురువారం సెలవు దినం కావడం వల్ల తన దగ్గర పూర్తి సమాచారం లేదని అన్నారు. ఆత్మ హత్య చేసుకున్న బిల్డింగ్ కు పర్మిషన్ లేని విషయం తమ దృష్టిలో లేదని అన్నారు. దామెరా లో నడుస్తున్న కాలేజీ నామమాత్రమే నని అన్నారు. పూర్తి సమాచారం ,వివరాలు పత్రిక ముఖంగా తెలియచేస్తాం అన్నారు.

# మోతె జగన్నాథం మృతి పట్ల ప్రగాఢ సంతాపం





**జనగామ ప్రభాతవార్త:** తెలంగాణలోని జనగామ జిల్లా అమ్మాపురం చెక్క తీగల తోలుబొమ్మలాట మోతె జగన్నాథం ఆకస్మిక మృతి పట్ల తెలంగాణ దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ చైర్మన్ వేదకుమార్ మణికొండ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "బొమ్మలోల్లు" అని ఆప్యాయంగా పిలుచుకునే మోతె జగన్నాథం, చెక్క తీగల తోలుబొమ్మలాట ద్వారా శతాబ్దాల నాటి కథా సంప్రదాయాన్ని పరిరక్షించడానికి అంకితమైన కళాకారుల బృందానికి నాయకత్వం వహించాడు. వీరి ప్రదర్శనలు రామాయణం, మహాభారతం వంటి ఇతిహాసాలకు, ప్రహ్లాద, రామదాసు కథలకు ప్రాణం పోశాయి. ఈ బృందం యొక్క కళానైపుణ్యం తెలంగాణ ప్రాంతపు గొప్ప సాంస్కృతిక వారసత్వానికి ప్రాతినిధ్యం వహిస్తుంది. ప్రస్తుతం తెలంగాణలోని వరంగల్ ఉమ్మడి జిల్లాలో ఒకే మోతె కుటుంబానికి చెందిన రెండు బృందాలు మాత్రమే మిగిలాయి. జగన్నాథంతో తనకున్న సుదీర్ఘ అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ వేదకుమార్ మణికొండ 2006లో ఢిల్లీలోని నేషనల్ మాన్యుస్క్రిప్ట్ మిషన్ తో జగన్నాథం బృందం తో కలిసి పనిచేసిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. వీరంతా కలిసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని 3 ప్రాంతాలలోని 11 జిల్లాల్లో పర్యటించారు. నేషనల్ మాన్యుస్క్రిప్ట్ మిషన్ అవేర్ నెస్ ప్రచారం జగన్నాథం బృందం తోలుబొమ్మలాట ప్రదర్శనలు విద్యా సంస్థలు మరియు ప్రజలలో సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ మరియు ప్రాముఖ్యతకు దోహదపడ్డాయి. వేదకుమార్ తో దేశంలో సాంస్కృతిక అవగాహనను పెంపొందించే జగన్నాథం చెక్క తీగల తోలుబొమ్మల బృందంతో అనేక వర్క్ షాప్ లు మరియు ప్రదర్శనలు కూడా నిర్వహించారు. దశాబ్దాలుగా హైదరాబాద్ లో జరిగిన అంతర్జాతీయ బాలల చలన చిత్రోత్సవాల్లో ప్రదర్శనలు ఇప్పించాము .ప్రముఖ చలన చిత్ర నిర్మాత అజిత్ నాగ్ చెక్క తీగల తోలుబొమ్మలాటకు వారి ప్రత్యేక సాంస్కృతిక విలువను వర్ణించే "బొమ్మలోల్లు" అనే డాక్యుమెంటరీ చిత్రంలో జగన్నాథం జీవితం మరియు కళా రంగానికి ఆయన సేవలు చక్కగా తెలియపరిచారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు సిఫార్సులతో సహా వేదకుమార్ యొక్క నిరంతర ప్రయత్నాల ద్వారా, జగన్నాథం మరియు అతని బృందం భారతదేశంలోని 12 కి పైగా రాష్ట్రాలలో ప్రదర్శనలు ఇస్తూ జాతీయ వేదికలపై గుర్తింపు పొందారు. దురదృష్టవశాత్తూ, చెక్క బొమ్మలాట (చెక్క తీగల తోలుబొమ్మలాట) ఇప్పుడు అంతరించిపోయే దిశలో ఉంది, సామాజికఆర్థిక సవాళ్ల కారణంగా యువతరం పరిమిత ఆసక్తిని చూపుతోంది. తెలంగాణ దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ చైర్మన్ వేదకుమార్ మణికొండ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయన కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని, తెలంగాణ రాష్ట్రానికి ఆయన చేసిన సంప్రదాయ సాంస్కృతిక రూపాన్ని గుర్తించాలని, అంతరించిపోతున్న ఈ సంప్రదాయాలను వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతూ, ఈ కళను సజీవంగా ఉంచడంలో మిగిలిన కీలుబొమ్మల కుటుంబ కళాకారులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అంతరించిపోతున్న కళారూపాన్ని తిరిగి పూర్వ వైభవం తీసుకురావడానికి తక్షణ చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తున్నాను అని తెలిపారు. జగన్నాథంకు పద్మశ్రీ దక్కేలా ప్రయత్నం జరుగుతున్న సంధర్భంలో ఆయన ఆకస్మిక మృతి తీవ్రంగా కలిచి వేసిందన్నారు. కళారంగానికి ఆయన మృతి వల్ల ఏర్పడిన నష్టం పట్ల వేదకుమార్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మోతె జగన్నాథం కుటుంబానికి వేదకుమార్ మణికొండ ప్రగాఢ సానుభూతి తెలిపారు. గొప్ప కళాకారుడి మృతికి సంతాపం తెలిపారు.



# నిఘా నీడలో ఇంటర్ ప్రాక్టికల్స్

మొదటి పేజి తరువాయి..



ఇంటర్ విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యేందుకు ప్రాక్టికల్ మార్కులు కూడా ఉపయోగపడుతున్న నేపథ్యంలో అధికారులు కట్టుదిట్టం చేస్తున్నారు. పారదర్శకంగా పరీక్షలు నిర్వహించి ప్రతిభ కలిగిన విద్యార్థులకు మాత్రమే ప్రాక్టికల్స్ లో మంచి మార్కులు ఇవ్వనున్నారు. ప్రాక్టికల్స్ లో విద్యార్థులు చూపిన ప్రతిభ ఆధారంగా నే మార్కులు ఇచ్చేలా చర్యలు చేపట్టారు. ప్రస్తుతము విద్యార్థులకు వేసిన మార్కులు బోర్డు పోర్టల్లో నమోదు సీసీ కెమెరాల నడుమ జరిగేది. ఈసారి ప్రయోగశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి మార్కులు వేసేలా చర్యలు తీసుకుంటున్నారు. వచ్చే ఫిబ్రవరి 3 నుంచి 22 వరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించేందుకు ఇంటర్ బోర్డు అధికారులు టైం టేబుల్ ప్రకటించారు. మార్చి 5 నుంచి థియరీ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ప్రభుత్వం కూడా ఒక్కొక్క ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రాక్టికల్ మెటీరియల్ కొనుగోలుకు 25వేల రూపాయలు మంజూరు చేసింది. పరికరాలు లేక విద్యార్థులు ప్రయోగాలకు దూరమవుతున్న నేపద్యంలో ప్రభుత్వము నిధులు కేటాయించిన సంగతి తెలిసిందే. విద్యార్థులతో ప్రాక్టికల్స్ ప్రయోగశాలలో మంచిగా చేయించి ప్రయోగ పరీక్షలను కూడా పకడ్బందీగా నిర్వహించాలన్నదే ప్రభుత్వము అధికారుల లక్ష్యం. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రభుత్వం గుర్తింపు పొందిన ప్రైవేటు జూనియర్ కళాశాలలు కూడా ఉన్నాయి. అన్ని కళాశాలలో ఈ విద్యా సంవత్సరం ప్రాక్టికల్ పరీక్షలు సీసీ కెమెరాలు నీడలో జరగనున్నాయి. ప్రతి పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నారు. వీటిని ప్రశ్న పత్రాలు తెరిచే గదుల్లో, కారిడార్, కళాశాల భవనాల చుట్టుపక్కల ఏర్పాటు చేస్తారు. ప్రశ్నాపత్రాలు వర్షానికి తడవకుండా ఈసారి బండిల్సును లో డెన్సిటీ పాలిథిన్ బ్యాగుల్లో పంపనున్నారు. సదరు బండిల్స్ మధ్యలో తెరిచిన తిరిగి అతకవు. ఈ నేపద్యంలో ప్రశ్నాపత్రాలు లీక్ అయినట్లు గుర్తించే అవకాశం ఉంది. ఇంతకుముందు ప్రశ్నాపత్రాల బండిల్స్ ఉమ్మడి జిల్లా కేంద్రాల్లోని స్ట్రాంగ్ రూములకు తీసుకొచ్చి అక్కడ నుంచి పరీక్షలకు ఐదు రోజుల ముందు ఆయా కళాశాలల పరిధిలోని పోలీస్ స్టేషన్లకు పంపేవారు. ఈసారి మాత్రం ఆయా జిల్లా కేంద్రాలకు పంపనున్నారు. ఇంటర్ బోర్డు అధికారులు మరో అడుగు ముందుకేసి ప్రశ్నాపత్రాలు లీక్ అవుతే గుర్తించేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రశ్నాపత్రాలపై క్యూఆర్ కోడ్ తో పాటు సీరియల్ నెంబర్ ముద్రిస్తారు. ఏ పరీక్షా కేంద్రం నుండి ప్రశ్నాపత్రం లీక్ అయిందో సదరు సీరియల్ నెంబర్ ఆధారంగా వెంటనే గుర్తించే అవకాశం ఉంది. క్యూఆర్ కోడ్ లో వివరాలు పూర్తిగా పేర్కొంటారు. ఇది ఇలా ఉండగా ప్రయోగ పరీక్షలకు వారం రోజులు ముందుగా విద్యార్థులకు హాల్ టికెట్లు అందజేసేవారు. ఈసారి నెల రోజులు ముందుగానే హాల్ టికెట్లు ఇవ్వనున్నట్లు ఇంటర్ బోర్డు అధికారులు నిర్ణయించారు. హాల్ టికెట్ జారీ కాగానే విద్యార్థుల మొబైల్ నెంబర్లకు మెసేజ్ అందుతుంది. ఒక్కొక్క విద్యార్థి నుండి రెండు ఫోన్ నెంబర్లు తీసుకుని రెండింటికి మెసేజ్లు పంపుతారు. పరీక్షల సమయంలో సమస్యలు ఏర్పడితే విద్యార్థులు ఫోన్లు చేసేందుకు హాల్ టికెట్లపై హైదరాబాద్ ఇంటర్ బోర్డు కార్యాలయంలో ఉండే పరీక్షల కంట్రోలర్ తో పాటు ఆయా జిల్లాల ఇంటర్ విద్యాశాఖ అధికారుల ఫోన్ నెంబర్లు ముద్రిస్తారు. దీంతో విద్యార్థులు ఫోన్ చేసి సమస్యలను పరిష్కరించుకోవచ్చు. వచ్చే విద్యా సంవత్సరం నుండి నూతన విద్యా విధానం అమలు కానుంది. ఈ క్రమంలో ఇంటర్ బోర్డు కొనసాగుతుంది. దీంతో సంస్కరణలు ప్రవేశపెట్టి ఇప్పటినుంచే పరీక్షల విధానాన్ని మరింత కట్టుదిట్టం చేసే విధంగా అధికారులు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందనేది స్పష్టం అవుతుంది. ప్రాక్టికల్ పరీక్షలకు మరో నెల రోజుల వ్యవధి ఉన్నందున లెక్చరర్స్ విద్యార్థులతో ప్రయోగాలు చేయించి పరీక్షలకు సిద్ధం చేయటం మంచిదని పలువురు పేర్కొంటున్నారు. దొడ్డి దారిలో వెళ్లి మార్కులు పొందే బదులు ఇప్పటినుంచే విద్యార్థులకు ప్రయోగాల పట్ల అవగాహన పెంపొందించి పరీక్షలకు సిద్ధం చేస్తే మంచి మార్కులు పొందవచ్చు. ఇంగ్లీష్ తోపాటు భౌతిక శాస్త్రం, రసాయనిక శాస్త్రం, వృక్షశాస్త్రం, జంతు శాస్త్రం సబ్జెక్టులకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తారు. ఈ విద్యా సంవత్సరం ప్రయోగ పరీక్షలతో పాటు థియరీ పరీక్షలు కూడా పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు సిద్ధమయ్యారు.

## సంధ్య థియేటర్‌లో జరిగిన ఘటనకు పూర్తి బాధ్యత అల్లుఅర్జున్ వహించాలి

*నల్లబెల్లి, డిసెంబర్ 26, ప్రభాతవార్త*



సంధ్య థియేటర్‌లో జరిగినటువంటి తొక్కిసలాటలో ఒక మహిళ మృతిచెందడం కుమారుడు కోమాలలోకి వెళ్లడం అత్యంత బాదాకరమని దీనికి పూర్తి బాధ్యత అల్లు అర్జున్ వహించాలని కోరుతూ నల్లబెల్లి సబ్‌పోస్టు ఆఫీస్ రిజిస్టర్ పోస్టు ద్వారా తెలంగాణ దళిత విద్యావంతుల ఐక్యవేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి విజ్ఞాపన పత్రాన్ని పంపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల యొక్క ఆధార అభిమానాలు ఉన్నటువంటి సెలబ్రిటీలు ప్రజలు ఇచ్చినటువంటి గౌరవాన్ని సామాజిక బాధ్యతను నెరవేర్చాలని ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు భద్రత ఏర్పాట్లను చూడాలని చనిపోయినటువంటి మహిళ వారి కుమారుడికి అయ్యే వైద్య ఖర్చులను అల్లు అర్జున్ బాధ్యత వహించాలని సినీ పరిశ్రమలో వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల మండల కమిటీ అధ్యక్షులు పులి రమేష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-బ్యాంకు మేనేజర్ మోహన్ కాంత్**

*చెన్నారావుపేట, డిసెంబర్ 26, ప్రభాతవార్త*




సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి జరుగుతున్న సైబర్ ఆర్థిక మోసాల పట్ల ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలని ఎస్‌బిఐ మేనేజర్ మోహన్‌కాంత్ అన్నారు. చెన్నారావుపేట మండల కేంద్రంలో శ్రీధరణి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కల్లెపు శోభారాణి ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సహకారంతో స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలకు, రైతులకు, వ్యాపారులకు, యువకులకు, విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య యుబిఐ లీడ్ బ్యాంక్ ఎఫ్ఎల్‌సి వరంగల్ జిల్లా కౌన్సిలర్ భాస్కరచారి స్థానిక మేనేజర్ మోహన్ కాంత్‌లు హాజరై మాట్లాడుతూ అందరు ఆర్థిక అక్షరాస్యతపైన పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. సైబర్ మోసాల పట్ల ఖాతాదారులందరు అప్రమత్తంగా ఉండాలని సైబర్ శాఖ ఏర్పాటు చేసిన ట్రోల్‌ఫ్రీ నెంబర్ 1930 గుర్తుపెట్టుకోవాలని డబ్బు సంపాదించుకోవడం ఎంత ముఖ్యమో, దాచుకోవడం ఎంత ముఖ్యమో, కాపాడుకోవడం అంతే ముఖ్యమని బ్యాంకు సంబంధిత ఓటీపీ, పిన్, వ్యక్తిగత అకౌంట్ వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని లింకులను నొక్కడం చేయద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్జిటిసి జున్నుతుల రాంరెడ్డి, ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ గణేష్, సంస్థ ఫీల్డ్ కోఆర్డినేటర్ ఈదునూరి రమేష్, ప్రాజెక్టు కోఆర్డినేటర్ ముదీన్‌ఖాన్, మహిళా సంఘ ప్రతినిధులు వివోలు మమత, సరోజ, యమున, స్పందన, సంస్థ ఫీల్డ్ ఆఫీసర్స్ సౌజన్య, కీర్తన, కళాకారులు సాంబరాజు, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*చెన్నారావుపేట, డిసెంబర్ 26, ప్రభాతవార్త*




అఖిల భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల కేంద్రం చెన్నారావుపేటలో గురువారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకను పురస్కరించుకొని పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు గుంపెల్లి మునీశ్వర్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో పార్టీ అభివృద్ధి పోరాటం చేసిన త్యాగధనుల పోరాట కృషిని తీసుకొని పోరాటాలు చేయాలని పేర్కొన్నారు. తాము ఎప్పుడు పేద ప్రజల పక్షాన నిలిచి ఉద్యమాలు చేస్తామన్నారు. రానున్న రోజుల్లో కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, కర్షక దోపిడి విధానాలు ఎండగడదామన్నారు. ఇందుకోసం కార్మికులు ఐక్యత చాటుకోవాలన్నారు. ఈ సమావేశంలో సీపీ మండల సహాయ కార్యదర్శి నర్సింహా మండల కమిటీ సభ్యులు కూతురు దామోదరరెడ్డి, గట్ల కృష్ణ, ముదురు కట్టయ్య, జన్ను సమ్మయ్య, బొంత కొమురయ్య, కేశలు మహిళా సంఘము కార్మికులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

*నెక్కొండ, డిసెంబర్ 26, ప్రభాతవార్త*



మండలంలోని సుమంగళి ఫంక్షన్ హాల్‌లో జరిగిన పోతర్లా అనిత– వీరభద్రు దంపతుల కూతురు కవిత– గణేష్‌ల వివాహ మహోత్సవానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై వదూవరులను ఆశీర్వదించారు. నియోజకవర్గ నాయకులు టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, పెండెం రామానంద్, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నర్సంపేట కోర్టు ఏజీపీ బండి శివ, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగం ప్రశాంత్, మండల కాంగ్రెస్ నాయకులు కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయికృష్ణ, కాంగ్రెస్ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## యువత వ్యాపారాల్లో రాణించాలి

*నర్సంపేట, డిసెంబర్ 26, ప్రభాతవార్త*



సమయాన్ని వృదా చేయకుండా తమ యొక్క ప్రతిభ నైపుణ్యంతో యువత వ్యాపార రంగాల్లో రాణించాలని నర్సంపేట ఎమ్మెల్యే మాధవరెడ్డి అన్నారు. మండలంలోని అక్కల్‌చెడ గ్రామ శివారు లచ్చినాయక్ తండాకు చెందిన బానోతు వీరు నర్సంపేట పట్టణంలో రఘురామ ఆగ్రో ఏజెన్సీస్ పురుగుల మందు విత్తనాల నూతన షాపును ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిన నూతన షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా షాపు యజమాని బాణోతు వీరుని అభినందించి మాట్లాడుతూ గిరిజన యువకులు ఇలాంటి రంగాన్ని ఎంచుకోవడం సంతోషమన్నారు. రానున్న రోజుల్లో యువ వ్యాపారులకు తమ వంతు సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పిసిసి సభ్యులు పెండెం రామానంద్, మార్కెట్ డైరెక్టర్ కోరె కుమారస్వామి, కోరె రమేష్, గుండె కుమారస్వామి, బొంత శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వదూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

*నెక్కొండ, డిసెంబర్ 26, ప్రభాతవార్త*



మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన సీనియర్ మండల నాయకులు మాజీ సర్పంచ్ బొల్లెబోయిన వీరస్వామి రాజమ్మ దంపతుల కుమారుడు శ్రీకాంత్ యాదవ్ మహేశ్వరిల వివాహానికి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి హాజరై వదూవరులను ఆశీర్వదించారు. ఆయనతో పాటు పిఎసిఎస్ చైర్మన్ మారం రాము, సంఘాని సూరయ్య, షేక్ అబ్దుల్‌నబి, కొమ్ము రమేష్‌యాదవ్, సూరం రాజిరెడ్డి, కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, తాటిపెల్లి శివకుమార్, జాటోతు రమేష్‌నాయక్, లావుడ్య హరికిషన్, పొడిశెట్టి సత్యం, బానోతు వాగ్యనాయక్, దేవబోయిన వీరభద్రయ్య, లావుడ్య యాకుబ్, సొడారపు శ్రీనివాస్, బాదావత్ రవి, లావుడ్య రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

**గృహ ప్రవేశ కార్యక్రమంలో....**

మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన తేజావత్ రమేష్– స్వాతి దంపతుల నూతనంగా ఏర్పాటు చేసుకున్నటువంటి గృహప్రవేశ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ పిఎసిఎస్ చైర్మన్ మారం రాము, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సంఘాని సూరయ్య, మాజీ సొసైటి చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ లావుడ్య హరికిష్ తదితరులు పాల్గొన్నారు.

## సమసమాజ నిర్మాణమే లక్ష్యంగా సిపిఐ అలుపెరగని పోరాటం

**-అజేయమైనది కమ్యూనిజం, అజరారమైనది సోషలిజం**

**-సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్**

*గార్ల, డిసెంబర్26 ప్రభాతవార్త:*

బడుగు, బలహీన, మద్యతరగతి వర్గాల ప్రజల అభ్యున్నతియే కాక, సమసమాజ నిర్మాణం కోసం సిపిఐ పార్టీ అలుపెరగని పోరాటాలు సాగిస్తుందని సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ అన్నారు. సిపిఐపార్టీ శతాబ్ధి ఆవిర్భావ ధినోత్సవాన్ని పురష్కరించుకొని గురువారం మండలంలో పార్టీ ఆద్వర్యంలో ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జంపాల వెంకన్న, స్థానిక నెహ్రూసెంటర్‌లో పార్టీ సీనియర్ నాయకులు పోతుల నరసింహారావు పార్టీ జెండాలను ఎగురవేశారు. మండల పార్టీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలలో ఆయన పాల్గొని మాట్లాడుతు స్వాతంత్ర్య ఉద్యమంలో పలువురు విప్లవకారులు, దేశభక్తులు కమ్యూనిజం స్థాపనయే లక్ష్యంగా కాన్పూర్‌లో సమావేశమై భారతకమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావసభను నిర్వహించారు అదే సిపిఐపార్టీ ఆవిర్భావ దినోత్సవమన్నారు. ఆవిర్భావంతో అనేక ప్రజా ఉద్యమాలు, తెలంగాణ సాయుధ పోరాటం సాగించి నైజాం రాజరిక వ్యవస్థను కూకటివేళ్ళతో పెకలిండంతో పాటు వేలాధి ఎకరాలను పేదలకు పంచి, లక్షలాధి మందికి ఇళ్లస్థలాలను ఇప్పించిన ఘనత సిపిఐ పార్టిదేనన్నారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలపై పోరాటాలు చేసి అగ్రభాగాన నిలిచిందన్నారు. పార్టి ఆద్వర్యంలో అనేక అనుబంద కార్మిక, ప్రజాసంఘాలను నిర్మించి, ఒడిదుడుకులను అనేకం ఎదర్కొంటు లక్షలాధి నాయకులు, కార్యకర్తలను తయారు చేసి నిరంతరం ప్రజల మద్యనే తిరుగుతు ప్రజాసమస్యలపై అలుపెరగని పోరాటాలు సాగిస్తుందన్నారు. ఈరోజు దేశంలో బరోసాగా జీవిస్తున్నారంటే అది కమ్యూనిస్టులు ప్రజలకు అందించిన ప్రజాచైతన్యమేనన్నారు. భవిష్యత్‌లో సోషలిస్టు సమాజ నిర్మాణమేనని ఆశాభావం వ్యక్తం చేశారు. అమరవీరుల స్పూర్తితో ప్రజా ఉద్యమాలు బలోపేతం చేస్తు పార్టిని మరింత బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరం కంకణబద్దులై ముందుకు సాగాలని కోరారు. 100యేండ్ల ఎర్రజెండాను మోస్తున్న వీరులకు, వారికుటుంబాలకు, వీరమరణం పొందిన అమరులకు కష్టాలు, కన్నీళ్ళు, ఎన్నోత్యాగాలతో పార్టిని కాపాడుకుంటున్న ప్రతి కమ్యూనిస్టు ముద్దబిడ్డకు రెడ్ సెల్యూట్ అనిన్నారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి జంపాల వెంకన్న, సీనియర్ నాయకులు పోతుల నర్సి ంహారావు, మండల సహాయకార్యదర్శి రాగం రమేష్, నాయకులు దూపాటి జనార్ధన్, మాగం లోకేష్, గుగులోత్ సక్రు, నాగరాజు, నాగేష్, వెంకటనర్సమ్మ, భిక్షం, ఎల్లంకి సరిత, పిచ్చయ్య, శ్రీను, మేకపోతుల వెంకన్న, మాగం రమేష్, సుధాకర్ రెడ్డి, సంగం వెంకన్న, వీరస్వామి, తదితరులున్నారు.



# కాటారం వార్త

## కొయ్యూరు పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డిఎస్పీ

*మల్హార్ రావు, డిసెంబర్ 26, ప్రభాతవార్త*



మండలంలోని కొయ్యురు పోలీస్ స్టేషన్ ను గురువారం అన్యువల్ ఇన్స్పెక్షన్ కార్యక్రమంలో భాగంగా కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ రికార్డ్స్, ఫైల్స్, స్టేషన్ వెహికల్స్, క్రైమ్ వెహికల్స్ , స్టేషన్ భవనాన్ని మరియు సిబ్బంది నివాస క్వార్టర్స్ ను పరిశీలించారు. అదేవిధంగా డిఎస్పి మాట్లాడుతూ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుదారులతో మరియు పౌరులతో మర్యాదగా వ్యవహరిం చాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరిం చాలని, అసాంఘిక కార్యకలాపాలను ఎప్పటికప్పుడు నియంత్ర తిస్తూ లాండ్ అండ్ ఆర్డర్ ను సవ్యంగా అమలు చేయాలని కొయ్యూరు ఎస్సై మరియు సిబ్బంది కీ సూచించారు. ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా వ్యవహరించాలని,100 నెంబర్ పై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. కాటారం సిఐ నాగార్జున రావు కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా అనాథాశ్రమంలో అన్నదానం

*కాటారం, డిసెంబర్ 26, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం దామరకుంట గ్రామానికి చెందిన తోడే శ్వేత వంశీకృష్ణ దంపతుల కుమారుడు శ్రీతిక్ వేదన్ష్ రెడ్డి రెండవ పుట్టినరోజు సందర్భంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అమృత వర్షిని అనాథాశ్రమంలో వృద్ధులకు గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆతిథ్య స్వీకరించిన ఆశ్రమంలోని వృద్ధులు శ్రీతిక్ వేదన్ష్ జన్మదిన వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపి మనసారా దీవించారు. ఈ సందర్భంగా శ్వేతా రెడ్డి మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకలు ఆడంబరంగా జరుపుకోకుండా పేదలకు సహాయం చేస్తే అందులో ఉన్న తృప్తి మరెందులోనూ ఉండదన్నారు. కుమారుడు పుట్టినరోజున వృద్ధులకు, వికలాంగులకు అన్నదానం చేయడం మాకు ఎంతో సంతృప్తి ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో అమృత వర్షిని నిర్వాహకులు శ్యామ్, బండం తిరుపతిరెడ్డి, గోనె అజయ్ రెడ్డి, బాసాని శ్రీ ప్రియ, సూరం వర్ణిత తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ ను తిరిగి అప్పగింత

*మహాదేవపూర్, డిసెంబర్ 26, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ గ్రామానికి చెందిన చేనపూరి మహేష్ డిగ్రీ స్టూడెంట్ అను అతడు తనకు చెందిన ఒప్పో(ఒప్పో )కంపెనీ ఎఫ్ 23 మోడల్ మొబైల్ ఫోను పోగొట్టుకున్నాడు. కాగా మహదేవపూర్ పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా పోలీసు వారు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా అట్టి మొబైల్ ఫోను గుర్తించి గురువారం అతడికి అప్పగించడం జరిగిందని తెలిపారు. మొబైల్ ఫోను ను గుర్తించడంలో కృషిచేసిన కానిస్టేబుల్ చంద్రమోహన్ ను ఎస్సై కె.పవన్ కుమార్ అభినందించారు.

# విద్యుత్ యూనియన్ జిల్లా అధ్యక్షునిగా నాగుల తిరుపతి రెడ్డి

*మలహార్ రావు , డిసెంబర్ 26, ప్రభాతవార్త*



తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్82 జిల్లా అధ్యక్షులుగా నాగుల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి గా సాల్పల సంపత్ ను ఏకగ్రీవ ఎనుకున్నట్లు ప్రకటించారు. తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్ 82 జయశంకర్ భూపాలపల్లి జిల్లా సర్వ సభ్య సమావేశం మల్హార్ రావు మండలం నాగులమ్మ గుడి ఆవరణలో జరిగినట్లు తెలిపారు. ఈ సమావేశనికి ఎన్ పిడిసి యల్ కంపెనీ కార్యనిర్వాహణ అధ్యక్షులు నాగుల తిరుపతిరెడ్డి పాల్గొని ప్రోహిబిషన్, పీరియాడ్ డిక్లేర్ మరియు ఆర్టిజన్ విద్యుత్ ఉద్యోగులకు వచ్చే పండుగ సెలవులు కాటారం లో కాబోయే డివిజన్ కార్యాలయం గురించి, మరియు మ్యూచివల్, జనరల్ ట్రాన్స్ఫర్ గురించి చర్చ జరిగిందని అన్నారు. సమావేశం అనంతరం జిల్లా బాడీని కార్మికుల సమక్షంలో ఎన్నుకున్నారు. మారుమూల ప్రాంతామైన మహాదేవపూర్ మండలం సూరారం గ్రామానికి చెందిన నాగుల తిరుపతి రెడ్డికి ఇప్పటికే ఎన్ పిడిసియల్ పరిధిలో అనగా (ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్, ఖమ్మం )జిల్లాలపరిధిలో ఉత్తర విద్యుత్ పంపిణి సంస్థ కు కార్యనిర్వాహన అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వర్తిస్తుండగా అదనంగా జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా అధ్యక్షులుగా నాగుల తిరుపతి రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా సల్పల సంపత్, వర్కింగ్ ప్రెసిడెంట్ చందా సతీష్ కుమార్ ని జిల్లా ఉపాధ్యక్షులుగా ఏ.సంపత్ రెడ్డి, కుక్క. అంజయ్య, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా గా పొన్నం. విద్యాసాగర్, చిలివేరు శ్రీధర్, అసిస్టెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గా బోడ రఘునందన్, మీడియా ఇంచార్జిగా కడారి ధనుష్, జాయింట్ సెక్రటరరీలు వేముల రవి, మరియు ఎన్ రవికుమార్, ఆర్థిక కోసధికారిగా పడిదల రవీందర్ రావులను .కార్యవర్గ సభ్యులు నరిగే రాజయ్య, భూక్యా కృష్ణ, ఎన్. రాజేంద్ర ప్రసాద్, తొర్రం అనిల్ కుమార్, బి . రాజేష్, చెప్యాల అనీష్ రావ్ ఎన్నుకోబడిన తర్వాత జిల్లా అధ్యక్ష, కార్యదర్శులకు కార్మికులు సన్మానం చేశారు. తరువాత బాడీ సభ్యులకు సన్మానం చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమం లో జిల్లా విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

### బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు రామిల్ల కిరణ్

*కాటారం, డిసెంబర్ 26, ప్రభాతవార్త*



బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు రామిల కిరణ్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటకాలంలో ఉండగానే తడిసి ముద్దయిందని కావున ప్రభుత్వం వెంటనే మద్దతు ధరతో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే నష్టపోయిన పత్తి, మిర్చి పంటను అంచనా వేసి సదరు రైతులకు న్యాయం చేసి ప్రతీ రైతును కూడా ఆదుకోవాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు రామిల్ల కిరణ్ తెలిపారు.

## అయ్యప్ప శరణు ఘోషతో ఆధ్యాత్మిక వాతావరణం

### వైభవోపేతంగా అయ్యప్ప స్వామి శోభాయాత్ర

### మంత్రముగ్ధులైన కాటారం మండల ప్రజలు

*కాటారం డిసెంబర్ 26 ప్రభాతవార్త*

అయ్యప్ప స్వామి శోభయాత్రను గురువారం వైభవంగా నిర్వహించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలో అయ్యప్ప స్వాములు పంబ ఆరట్టు(శోభయాత్ర)ను ఘనంగా నిర్వహించారు. శ్రీ ఆనంద ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం ఉత్సవ మూర్తిని ఊరేగింపు కార్యక్రమాన్ని వైభోత్పంగా చేపట్టారు. మహిళలు మంగళ హారతులతో స్వామివారిని స్వాతం పలుకుతూ దర్శించుకున్నారు. మాలధారణ స్వాముల శరణఘోషతో, నృత్యలతో స్వామివారి ఆరట్టు మహోత్సవాన్ని కన్నుల పండుగగా జరిపించారు. పురవీధుల్లో ఊరేగింపు అనంతరం పవిత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర క్షేత్రం త్రివేణి సంఘంలో జలాభిషేకంతో పాటు చక్రస్నానాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శోభాయమానంగా జరిగిన స్వామివారి ఊరేగింపులో వేదపండీతులు భాను ప్రసాద్ శర్మ, జీవిశాస్త్రి, ఆలయ వ్యవస్థాపకులు బచ్చు అశోక్, ఆలయ కమిటీ అధ్యక్షులు బచ్చు ప్రకాష్, కమిటీ ప్రతినిధులు పీచర రామకృష్ణారావు, పెండ్యాల రంజిత్ కుమార్, చీమల రాజు, జక్కు మొగిలి, గురుస్వాములు అయిత వెంకన్న, మద్ది నవీన్, పసుల రామ చంద్రం, గంగిరెడ్డి లక్ష్మారెడ్డి, ముస్కమల్ల సత్యం, పాల్గొన్నారు.



## ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న మద్యం దుకాణాన్ని బంద్ చేయాలి

### ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం

### మండల అధ్యక్షులు రామగిరి రాజు

*మహాముత్తారం, డిసెంబర్ 26, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలోని పెగడపల్లి గ్రామం బెల్ట్ షాపులో కల్తీ బీర్లు లభ్యమయ్యాయని తెలిపారు. వివరాల్లోకి వెళ్తే..మహాముత్తారం పెగడపల్లి గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు మూడు బీర్లు తీసుకొని తాగడానికి ఓపెన్ చేయగా అందులో అడుగు భాగంలో వ్యర్థ పదార్థాలు చెత్త చెదారం ఉండడం గమనించినట్లు తెలిపారు. సమాచారం తెలుసుకున్న ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు రామగిరి రాజు అక్కడికి చేరుకొని ఇవి ఎక్కడి నుంచి తీసుకొచ్చరనగా యామనపల్లి లక్ష్మీనరసింహ వైన్స్ షాపు నుండి తీసుకొచ్చినమని చెప్పారని, యామనపల్లి వైన్స్ కి వచ్చి కల్తీ బీర్లకు సంబంధించి సమాచారం అడిగితే మాకు ఏమి తెలియదని, దానికి సంబంధించిన ఓనర్ కి ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయడం లేదని అన్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న మద్యంను ప్రభుత్వం పూర్తిగా బంద్ చేయాలని అన్నారు. మద్యం మత్తులో చూడకుండా త్రాగినట్లయితే అనారోగ్య భారిన పడే అవకాశం ఉందని అన్నారు. యామనపల్లి వైన్ షాపులో కల్తీ బీర్ల దందా జోరుగా సాగుతున్న ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని, ప్రభుత్వం వెంటనే స్పందించి యామనపల్లి గ్రామంలో ఉన్న వైన్స్ షాపుల పర్మిషన్ రద్దు చేసీ, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులు స్పందించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని అన్నారు. కార్యక్రమంలో మండల బిజెపి యూత్ ప్రెసిడెంట్ గుగులోత్ వంశీ, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా పట్టివేత

*మహాదేవపూర్, డిసెంబర్ 26, ప్రభాతవార్త*



మహదేవపూర్ ఎస్ఐ కె. పవన్ కుమార్ తన సిబ్బందితో యుక్తంగా ఎల్ అండ్ టీ రోడ్డు, బ్రాహ్మణపల్లి వద్ద పెట్రోలిం గ్ నిర్వహిస్తుండగా, అప్పుడే మహారాష్ట్రకు చెందిన సొన్నారి లక్ష్మీపతి అను అతడు ఒక ప్లాస్టిక్ కవర్ ను పట్టుకొని వస్తూ అనుమానాస్పదంగా కనిపించగా, వెంటనే ఎస్ఐ అట్టి వ్యక్తిని ఆపి తనిఖీ చేయగా అట్టి కవర్లో 20 లీటర్ల నిషేధిత గుడుంబా దొరికినట్లు పేర్కొన్నారు. వెంటనే మహాదేవపూర్ ఎస్ఐ పవన్ కుమార్ అట్టి గుడుంబాను స్వాధీనపరచుకొని, పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. వారితో పాటు స్థానిక పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# బీసీవిద్యార్థుల సమర శంఖారావం పోస్టర్ఆవిష్కరణ

### - పెండింగ్ స్కాలర్షిప్‌లను వెంటనే విడుదల చేయాలి

*ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 26 ప్రభాతవార్త :*

జనవరి 8వ తేది రోజున రవీంద్రభారతిలో బీసీ విద్యార్థుల సమర శంఖారావం సభను విజయవంతం చేయాలని కేయూ బీసీ విద్యార్థి సంఘం ఇంచార్జ్ అరగంటి నాగరాజు పిలుపునిచ్చారు. బిసి విద్యార్థుల సమరశంఖారావం పోస్టర్‌ను కేయూ బీసీ విద్యార్థి సంఘం ఇంచార్జ్ అరగంటి నాగరాజు ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ పరిపాలన భవనం ముందు ఉన్న రాణి రుద్రమదేవి విగ్రహంముందు గురువారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా నాగరాజు మాట్లాడుతూ జనవరి 8వ తేది రోజున రవీంద్రభారతిలో బీసీ విద్యార్థుల సమర శంఖారావం సభ నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి బీసీ విద్యార్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల త్యాగాలు బలిదానాలు పోరాటాలు లేనిదే తెలంగాణరాష్ట్రం లేదని, కానీ వచ్చిన తెలంగాణ రాష్ట్రంలో ఏవర్గానికి జరగని అన్యాయం విద్యార్థులకే జరుగుతుందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకివస్తే విద్యార్థులకు అండగా నిలబడతామని, బీసీ విద్యార్థులకు



పదివేల ర్యాంకు నిబంధనలు ఎత్తివేస్తావన్న మాట ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. విద్యార్థులకు స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్మెంట్ ప్రతి మూడు నెలలకు ఒకసారి చెల్లిస్తామన్నారు కానీ సంవత్సర కాలం పూర్తయినప్పటికీ కూడా ఇప్పటివరకు చెల్లించలేదన్నారు. గురుకులహాస్టల్ లకు పోస్టుమెట్రిక్ ప్రీ మెట్రిక్ హాస్టళ్లకు నూతన భవనాలు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ బీసీ విద్యార్థులు రాములు, అశోక్, భద్రయ్య, నాగరాజు, బండి నాగరాజు, సతీష్, కర్రు, రాజశేఖర్, మధు, ప్రతాప్, అనిల్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు

*పర్వతగిరి, డిసెంబర్ 26, ప్రభాతవార్త*

మండలంలోని ఎనుగల్ గ్రామపంచాయతీ కారోబర్ తక్కళ్లపల్లి వెంకటేశ్వర్లురావు తల్లి తక్కలపల్లి కాంతమ్మ ప్రార్ధీవ దేహానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు పూలమాల వేసి నివాళ్లర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు. బొంపల్లి దేవేందర్‌రావు, పులి ఎల్లగౌడ్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలిపారు. ఆయనతో పాటు గుండారపు అంజన్‌రావు, మాసాని యాకుబ్,



మండల మాజీ యూత్ ప్రెసిడెంట్ ఉడుతబోయిన కృష్ణమాసాని భాస్కర్ మందరాజ్, తొర్ర వెంకన్న, మాసాని బిక్షపతి సట్ల వెంకటేష్, గందం బాలరాజు, పులి వెంకన్న, పులి రవీందర్, పులి నరేందర్, దాసరి లింగయ్య పులి కృష్ణమూర్తి తదితరులు ఉన్నారు.

# పాలకుడిలా కాకుండా సేవకుడిలా అభివృద్ధి చేస్తున్నా

### పదేళ్లు కనీసం వసతులు కల్పించని నాయకులు ఇప్పుడు మాట్లాడటం సిగ్గుచేటు

### అధికారం పోగానే ఇంట్లో పడుకుని సామాజిక మధ్యమాల్లో ప్రశ్నించడం వలన జరిగేది ఏమి లేదు

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

*డిసెంబర్ 26, ప్రభాతవార్త బాలసముద్రం*

:అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని సమయానూసారంగా ప్రతి కాలనీ అభివృద్ధి చేస్తానని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు అన్నారు. గురువారం రోజున వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో కాంపౌండ్ వాల్ నిర్మాణానికి వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి, కొబ్బరికాయ శంకుస్థాపన చేసారు. అనంతరం ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ మీట్ లో గెలిచిన మీడియా మిత్రులకు వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకష్



రెడ్డి, మరియు వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ - 2024 బహుమతులు ప్రదానోత్సంం చేసారు. పదేళ్లలో తీళిళీ, బీజేపీ పార్టీ నాయకులు చేసింది ఏమి లేదని అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి కనపడుతుందని, పదేళ్లలో అభివృద్ధి చేయకుండా రాజకీయ పబ్బం గడిపి ఇప్పుడు అభివృద్ధి పట్ల మాట్లాడటం సిగ్గుచేటు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీలలో ప్రతి ఒక్కటి అమలు చేస్తూ, అప్పుల ఊబిలో ఉన్న రాష్ట్రాన్ని మెరుగు పడే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు.

## పంట రక్షణకి అక్రమ విద్యుత్ కనెక్షన్ ఇవ్వొద్దు

*శాయంపేట, డిసెంబర్ 26, ప్రభాతవార్త*

:పంట రక్షణకి, రైతులు విద్యుత్ కనెక్షన్లు ఇవ్వద్దని ఎన్పీడీసీఎల్ ఏఈ చందులాల్ రైతులకు సూచించారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ అడవి పందుల బెడద నుండి పంటను కాపాడుకోవడానికి 11 కెవి విద్యుత్ వైర్ల నుండి విద్యుత్ కనెక్షన్ ఇస్తున్నారని, ఇది చాలా ప్రమాదకరమని తెలిపారు. శాయంపేట మండలం గోవిందాపురం గ్రామంలో 11 కెవి విద్యుత్ వైర్లకి విద్యుత్ కనెక్షన్లు ఇస్తున్నారని, అడవి పందులు తాకగానే విద్యుత్ ప్రమాదంలో పందులు మరణిస్తున్నాయని, విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని అన్నారు. అర్ధరాత్రి సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు వెల్లడించారు. రాత్రి వేళల్లో విద్యుత్ ని క్రమబద్ధీకరించినందుకు వచ్చే



విద్యుత్ సిబ్బంది కూడా ప్రమాదాల బారిన పడిన సంఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు. ఇలాంటి ఘటనలలో ప్రమాదాలు జరిగితే విద్యుత్ శాఖకు ఎలాంటి సంబంధం ఉండదని రైతులకి పేర్కొన్నారు. రైతులందరూ సహకరించి విద్యుత్ మెయిన్ వైర్ల నుండి అక్రమ విద్యుత్ కనెక్షన్లు తీసుకోవద్దని, విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు.

## వేలేరు మండల కేంద్రానికి చెందిన మృతుని కుటుంబాన్ని పనువసించడానికి తెలంగాణ రాష్ట్రం మంత్రి ధనసరి సీతక్క

*వేలేరు డిసెంబర్ 26 ప్రభాతవార్త.*

వేలేరు మండల కేంద్రానికి చెందిన వంగపల్లి శంకర్ ములుగు సిఐ తండ్రి వంగపల్లి మల్లయ్య గారు ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని తెలంగాణ రాష్ట్ర మంత్రి ధనసరి సీతక్క రోజు వేలేరు లోని వారి స్వగృహానికి వచ్చి మృతునికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరమార్శించి భరోసాను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు






## కేయూ ఆల్ ఇండియా అథ్లెటిక్ జట్టు ఎంపిక

*ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 26 ప్రభాతవార్త :*



కాకతీయ యూనివర్సిటీ ఆల్ ఇండియా అథ్లెటిక్ మహిళల పురుషుల జట్టును ఎంపిక చేసినట్టు కేయూ క్రీడా కార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య తెలిపారు. భువనేశ్వర్ కెఐఎస్ ఎస్ యూనివర్సిటీలో జరిగే పోటీలలో ఈ క్రీడాకారులు పాల్గొంటారని క్రీడా కార్యదర్శి తెలిపారు. క్రీడాకారులకు కేయూ విసి ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అభినందనలు తెలిపారు.

## సన్నవడ్లకు బోనస్ చెల్లించలేదని రైతుల ఆందోళన

*పర్వతగిరి, డిసెంబర్ 26, ప్రభాతవార్త*



మండలంలోని జమాల్‌పురం, రోల్లకల్ రైతులు కాంటాలు నిర్వహించి 30 రోజులు గడుస్తున్నా ఇప్పటికి వరకు సన్నవడ్లకు బోసన్ పడడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతులు గోపాల్‌రావు, పిడుగు ఎల్లయ్య, పిడుగు ఉప్పలయ్య, బండి మల్లయ్య, పిడుగు సాంబయ్య, బైరబోయిన సంపత్, బైరబోయిన సదయ్య, సింగం బాబు, జిల్లా వెంకన్న, పిడుగు సారయ్య, బోయిన రవి, దుడ్డు శ్రీనివాస్, బోయిన రంజిత్ తదితరులు ఆరోపించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు చెప్పినప్పటికి దురుసుగా ప్రవరిస్తూ, పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత ఆఫీసర్లు తమకు బోనస్ డబ్బులు పడే విధంగా చూడాలని వారు కోరుతున్నారు.

## రెవిన్యూ ఇన్‌స్పెక్టర్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### -ట్రెంగా జిల్లా అధ్యక్షుడు భూక్య కస్నా

*పర్వతగిరి, డిసెంబర్ 26, ప్రభాతవార్త*



మేడ్చల్ జిల్లా జవహార్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని (కాప్రా) రెవిన్యూ ఇన్స్పెక్టర్ రమేష్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ట్రేంగ జిల్లా అధ్యక్షుఉ భూక్య కస్నా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విధి నిర్వాహణలో భాగంగా ప్రభుత్వ భూమిని పరిరక్షిస్తుండగా ఆర్‌పై దుండగులు దాడికి పాల్పడడం హేయమైన చర్యగా పేర్కొన్నారు. ప్రభుత్వం విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు,మత రాజకీయాలకు వ్యతిరేకంగా సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలి : సిపిఐ

*ములుగు, డిసెంబర్ 26, ప్రభాతవార్త:*






కమ్యూనిస్టు పార్టీ స్థాపించి నేటికి 100 సంవత్సరాలు అవుతుంది..ఈ శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఈరోజు ములుగు జిల్లా కేంద్రంలో బస్టాండ్ నుండి జిల్లా వైద్యశాల వరకు ర్యాలీ నిర్వహించి మజీద్ సెంటర్లో సిపిఐ పార్టీ జెండాను ఆవిష్కరించి ప్రసంగిస్తున్న సిపిఐ జిల్లా సహయ కార్యదర్శి జంపాల రవీందర్ గారు ఈ 100 సంవత్సరాల వ్యవధిలో కమ్యూనిస్టు పార్టీ ఎన్నో పోరాటాలు చేసి ఎన్నో విజయాలను సాధించింది..కమ్యూనిస్ట్ పార్టీ అఫ్ ఇండియా (సిపిఐ) పార్టీ 1925 డిసెంబర్ 26,వతేదీన కాన్పూర్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో స్థాపించ బడింది.. నాటి స్వతంత్ర ఉద్యమం నుండి నేటి తెలంగాణ ఉద్యమం వరకు బ్రిటిష్ వాడితో దేశానికి స్వతంత్రం కోసం పోరాడిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ నాటి నైజాంలకు రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడి తెలంగాణ విముక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం వీరోచితంగా పోరాడిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ కమ్యూనిస్టు నాయకులు కార్యకర్తలు.. ఎన్ని శిరస్సులు నేలరాలిన కమ్యూనిజం ఉదయించెనో కమ్యూనిస్టు పార్టీకి కార్యకర్తలే కంచుకోటలు నాయకులే ప్రజాదర కమ్యూనిస్టు పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా పదవులు ఉన్నా లేకున్నా ప్రతినిత్యం ప్రజల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కడు పేద వాడికి అండగా కార్మిక ,కర్షక ,విద్యార్థి ,యువజన ,మహిళా , ఉద్యోగ , ఉపాధ్యాయ , రచయితలు,కళలు , కళారంగం , శాస్త్ర సాంకేతిక రంగాలు , పత్రికా మీడియా రంగాలు , ఏర్పాటు చేసి దేశ అభివృద్ధి లో దేశ ప్రజల సంక్షేమం , లో సిపిఐ పాత్ర మరువలేనిది ,ఈ రోజు ప్రజలు అందరూ దేశం లో భరోసా గా జీవిస్తున్నారు అంటే కమ్యూనిస్టు లు అందించిన ప్రజా చైతన్యం అని చెప్పక తప్పదు ఇలాంటి పార్టీ ఇండియా లో 100 ఏళ్లుగా ప్రజల మధ్య కొనసాగటం మార్క్సిజం మూల సూత్రాల లో ఉన్న వర్గ దృక్పథం లోని గొప్పదనం ఎప్పటికైనా సమ సమాజం స్థాపన సోషలిజం ఇండియా లో అమలు కోసం సిపిఐ కృషి కొనసాగుతుంది అన్నారు. పెట్టుబడి దారి సామ్రాజ్యం లో కమ్యూనిస్టు లకు కొద్దిగా ఒడి దిడుకులు అవాంతరాలు కలిగినా అంతిమ ఫలితం సోషలిజమే ప్రజలకు ప్రత్యాన్మాయం అన్నారు, 100 ఏళ్లుగా ఎర్ర జెండా ను మోస్తున్న వీరులకు వారి కుటుంబా లకు , వీర మరణం పొందిన అమరులకు కష్టాలు కన్నీళ్లు ఎన్నో త్యాగాలు తో పార్టీ ని కాపాడు తున్న ప్రతి కమ్యూనిస్టు ముద్దు బిడ్డలకు సెల్యూట్, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు యం డి అంజద్ పాష,సిపిఐ ములుగు,వెంకటాపూర్, గోవిందరావు పేట, తాడ్వాయి,వెంకటాపూర్ మండల కార్యదర్శులు ముత్యాల రాజు, బండి నర్సయ్య,వడి సారయ్య,బండారి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇంజం కొమురయ్య, జక్కుల అయిలయ్య, ప్రజాసంఘాల నాయకులు, కొక్కుల రాజేందర్,తనుగుల రాజు, దాసరి సరోజన, జనగాం రజిత,లావుడ్య రామన్న,మద్రి స్వామి, రవి,తోట సంపత్,రొంటాల రమేష్, ఇనుముల భిక్షపతి, రఘు, పైడి, జక్కుల రాజు,దురిశెట్టి కిష్టయ్య,వడి సంపత్,నాగరాజు, మొగిలి శంకర్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# జిఎస్టి పన్నుల పేరుతో దేశ ప్రజలను దోపిడీ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

**తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఉద్యోగ నియమాకాల దరఖాస్తులపై జిఎస్టి ని ఉపసంహరించుకోవాలి.**

**డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్**




**ములుగు, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం జిఎస్టి పేరుతో దేశ ప్రజల పైన మోయలేని భారాలు మోపుతో పన్నుల రూపంలో దోపిడీ చేస్తుందని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిరసన వ్యక్తం చేయడం జరిగింది అనంతరం డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్ మాట్లాడుతూ నిరుద్యోగులపై పన్నుల భారాలు మోపడం తగదని, తక్షణమే ఉద్యోగ నియామకాల దరఖాస్తులపై జిఎస్టి వసూలు చేయడాన్ని ఉపసంహరించుకొని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇవ్వడం చేతకాని కేంద్ర ప్రభుత్వం ఉద్యోగ నియామక దరఖాస్తు ఫారాలపై జిఎస్టి ను వసూలు చేయడం సిగ్గుచేటన్నారు. శ్రీశ్రీ గారు అన్నట్టుగా "కాదేది కవితకు అనర్హం అగ్గిపుల్ల సబ్బు బిళ్ళ అన్నట్టు "కాదేది జిఎస్టి పనుల విధింపుకు అనర్హం అన్నట్టు" అన్ని వస్తువులు, పిల్లల పాల పౌడర్, చార్పనర్, పెన్సిల్ కూల్ డ్రింక్స్, పాప్ కార్న్ ,లాంటి వాటి పైన పన్నుల భారాలను మోపుతున్న కేంద్ర ప్రభుత్వం ఆఖరికి నిరుద్యోగ యువతను కూడా వదలట్లేదన్నారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి తమ పిల్లలను చదివిపిస్తున్నారని, కానీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉద్యోగాలకు దూరం చేసేవిధంగా వ్యవహరిస్తుందన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వకపోవడం, అప్పు డప్పుడు ఇచ్చిన నోటిఫికేషన్ లపై దరఖాస్తులకు జీఎస్టీ ని విధించడం దుర్మార్గమని అన్నారు. అగ్నివీర్ తో సహా మిగిలిన ఉద్యోగ నియామకాల దరఖాస్తు ఫారాలపై 18 శాతం జీఎస్టీ వసూలు చేస్తుందని, ఉత్తరప్రదేశ్ లోని కళ్యాణ్ సింగ్ సూపర్ స్పెషాలిటీ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్లోని పలు ఉద్యోగ ఖాళీల భర్తీకి జారీ చేసిన నోటిఫికేషన్ దరఖాస్తు ఫీజు తో పాటు దానిపై 18 జిఎస్టిని వేశారు. నోటిఫికేషన్ లో అన్ రిజర్వ్ ,ఓబిసి కేటగిరీల వారికి రూ1000, ఎస్సీ/ ఎస్టీలకు రూ600 దరఖాస్తు ఫీజు ఉండగా దానిపై జిఎస్టి 18 శాతం ఉంది. నిరుద్యోగ యువత పై అదనపు భారాలు మోపిన జిఎస్టిని తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకొని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ఉద్యోగాలు కల్పించేంతవరకు నిరుద్యోగ భృతిని ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువతపై జిఎస్టిని విధించడాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తా మని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కలువల రవీందర్ డివైఎఫ్ఐ నాయకులు చంటి రాకేష్ ముషరాఫ్ సాయి ప్రవీణ్ భరత్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లు ఊడ్చి.. నిరసన తెలిపిన సమగ్ర శిక్షా ఉద్యోగస్తులు

*ములుగు, డిసెంబర్ 26, ప్రభాతవార్త :*

సమగ్ర శిక్షా ఉద్యోగులు సమ్మెలో భాగంగా రోజుకో రకంగా నిరసన చేపడుతున్నారు.గురువారం 17వ రోజు నిరవధిక సమ్మె కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛతా సేవ పేరిట కలెక్టరేట్ మార్గంతో పాటుగా పోస్ట్ ఆఫీస్ కూడలిని చీపుళ్లతో ఊడ్చి శుభ్రం చేశారు.తమ సర్వీసును క్రమబద్ధీకరించాలని నినాదాలతో హోరెత్తించారు. 17 రోజులు పూర్తయినప్పటికీ ప్రభుత్వం లో చలనం రాకపోవడం చాలా బాధాకరమైన విషయం అని ప్రభుత్వాలు, పాలకులు మారిన సమగ్ర శిక్ష ఉద్యోగుల జీవితాలు మారకపోవడం దురదృష్టకరమని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే పరీక్షలు సంభవిస్తున్న వేళ విద్యార్థుల భవిష్యత్తును అర్థం చేసుకొని సమగ్ర శిక్షా ఉద్యోగస్తులందరినీ రెగ్యులర్ చేసి వారి జీవితాలతో వెలుగు నింపాలని ముఖ్యమంత్రి గారిని మనవి చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చల్లా భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమిడి కరుణాకర్, కోశాధికారి కుమార్ పాడియా, మహిళ జిల్లా అధ్యక్షులు కే జీవనప్రియ, ఉపాధ్యక్షులు ఎండీ ఫిరోజ్, కార్యవర్గ సభ్యులు సుజాత, సమన్వయకర్తలు రాజేశ్వరి, స్పెషల్ ఆఫీసర్లు జయ వసంతలక్ష్మి, అశ్విని, సుజాత, అరుణ,భాగ్యలక్ష్మి,పుష్పనీల, ప్రవీణ్, రమణి, రమేష్, సుబ్బారెడ్డి, తిరుమల, స్వప్న,గంగాధర్ మగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.



## ములుగు వార్త

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన టిఆర్ఎస్ నాయకులు

*ములుగు, డిసెంబర్ 26, ప్రభాతవార్త :*



కాశీందేవిపేట గ్రామంలో ఉప్పుల సాంబశివరావు మరియు రఘుపతి గారి తండ్రి అనారోగ్యంతో మరణించడం జరిగింది. కాసిందేవిపేట బీ ఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు భూక్యా అమర్ సింగ్ గారి ఆధ్వర్యంలో ములుగు జిల్లా మాజీ గ్రంథాలయం చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ గారు వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీ ఆర్ఎస్ నాయకులు ఎంపీటీసీ దేవర్నేని స్వామి రావు. మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు అధ్యక్షుడు మట్టెల అశోక్.ఎండి అంకుష్.లియాకత్ అలీ. తిరుపతి. పురుషోత్తం రావు. భాస్కర్.కవ్వంపల్లి బాబు నరసయ్య. మహేందర్ సుదర్శన్. సంపత్ స్వామి.సుధాకర్. లింగారావు. కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా (మెపా) ములుగు జిల్లా కార్యాలయం ప్రారంభం

**.రానున్న స్థానిక ఎన్నికలే ముదిరాజుల లక్ష్యం.**

**ముఖ్య అతిథిగా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ రాష్ట్ర కమిటీ.**

**ములుగు, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలో (మెపా) ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ ములుగు జిల్లా కార్యాలయం మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర కమిటీ సభ్యులు ముఖ్య అతిథిలుగా హాజరై ప్రారంభం చేయడం జరిగింది. అనంతరం ముఖ్య అతిథి మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.... రాష్ట్రంలో మొట్టమొదటి మెపా జిల్లా కార్యాలయం ములుగులో ఏర్పాటు చేయడం సంతోషం అని, రానున్న కాలంలో అన్ని జిల్లాల్లో మెపా కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని, సహకరించిన ములుగు జిల్లా ముదిరాజ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ములుగు జిల్లా అధ్యక్షులు అచ్చునూరి కిషన్ ముదిరాజ్ మాట్లాడుతూ... ములుగు జిల్లాలో ముదిరాజ్ సంఘాలను ఐక్యం చేస్తూ మెపాఖిను ముందుకు తీసుకెళ్తూ ఐక్యత అభివృద్ధి కోసం కృషి చేస్తామని అన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొన్నం రాజు ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవి ముదిరాజ్ మాట్లాడుతూ..ముదిరాజ్ లు ఏ రంగాల్లో ఉన్న ఐక్యం చేస్తూ అభివృద్ధి కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సింగరాపు రామకృష్ణ ముదిరాజ్, మెపా ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల నాగరాజు ముదిరాజ్, జిల్లా గౌరవ అధ్యక్షులు బండి రాజు ముదిరాజ్, మత్స్య శాఖ జిల్లా అధ్యక్షుడు సాధు రఘు ముదిరాజ్, తెలంగాణ ముదిరాజ్ మహా సభ జిల్లా అధ్యక్షుడు ఏర్ల వెంకన్న ముదిరాజ్, ఇంచర్ల మాజీ సర్పంచ్ మోర రాజయ్య ముదిరాజ్, అబ్బాపూర్ మాజీ సర్పంచ్ గండి కుమార్ ముదిరాజ్, నర్సాపూర్ మాజీ ఉప సర్పంచ్ సాధు రాజు ముదిరాజ్, మత్స్య శాఖ మాజీ జిల్లా అధ్యక్షుడు కళాళి అనిల్ ముదిరాజ్, డ్యాగల సలేందర్ ముదిరాజ్, ఉప్పు మొగిళి, భూమ నరేష్, మేకల రమేష్, మెట్టు సురేష్, సొప్పరి రాజేందర్, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు తాళ్ళ రవీందర్, కుక్కల కౌశిక్, సిద్దార్థ, సందయ్య, దేవేందర్, రాజన్న, కిరణ్ ముదిరాజ్ కుల బందువులు, తదితరులు పెద్దయెత్తున పాల్గొన్నారు.



# ఆశాల కు పని భారం తగ్గించి కనీస వేతనం 18000 ఇవ్వాలి

కరోనా సమయంలో ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయం

నేడు ములుగులో జరిగే ఆశ కార్యకర్తల చైతన్య యాత్రను

విజయవంతం చేయడానికి తరలిరండి

సిఐటియు మండల అధ్యక్షుడు ఉపేంద్ర చారి



**గోవిందరావుపేట ప్రభాతవార్త** ఆశా కార్యకర్తలకు ప్రభుత్వం 18 వేల రూపాయల కనీస వేతనం చెల్లించాలని సిఐటియు మండల అధ్యక్షుడు ముమ్మడి ఉపేంద్ర చారి అన్నారు. గురువారం ఆశా కార్యకర్తల సంఘం అధ్యక్షురాలు అర్రెం కనక లక్ష్మి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం పసర సిఐటియు కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఉపేంద్ర చారి హాజరై మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా కార్యకర్తలతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని ఆరోపించారు. ఇచ్చే చాలీచాలని వేతనాలతో దుర్భర జీవితాలు గడుపుతున్నారని అన్నారు.కరోనా సమయంలో ఆశ కార్యకర్తలు కరోణ సమయంలో ఆశా కార్యకర్తలు వారి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఇంటి ఇంటికి తిరిగి సేవలందించడం లో ఎంతో చెప్పుకోదగ్గ చిరస్మరణీయమైన గొప్ప సేవలు అందించడం జరిగింది. ఆశా కార్యకర్తలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీరి సేవను గుర్తించిన కూడా నేటి వరకు ఆశ కార్యకర్తలపై పనిభారం తగ్గలేదు. వీరికి కనీస వేతనాలు కూడా పెంచకుండా ఆశా కార్యకర్తల భవిష్యత్తు ప్రశ్నాత్మకంగా మారింది. ఆశా కార్యకర్తలు చేసిన సేవలను ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించిందని ఆయన తెలిపారు .కేంద్రంలో ఉన్న బిజెపి ఆశా కార్యకర్తలను గుర్తించి వారికి సరైన వేతనాలు ప్రమోషన్ ఇవ్వడంలో పూర్తిగా విఫలం చెందిందని మండిపడ్డారు. రాష్ట్రంలోని బీఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తు న్నాయని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సర్వేల పేరుతో రకరకాల పనులు అప్పగిస్తూ వారిపై పని భారం పెంచిందని కానీ దానికి అనుగుణంగా వేతనాలు చెల్లించడం లేదని విమర్శించారు . పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని పని భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు . ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని ఆశా కార్యకర్తలకు ఏఎన్ఎం ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు . అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆశ కార్యకర్తల రాష్ట్ర వ్యాప్త చైతన్య యాత్ర ఈనెల 27వ తేదీన ములుగు డీఎల్ ర్ గార్డెన్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని మండలంలోని ఆశా కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు మండల కార్యదర్శి జిట్టబోయిన రమేష్ ఉపాధ్యక్షురాలు చెన్న చంద్రకళ, సహాయ కార్యదర్శి ఏనుగు మాధవి. ఆశా కార్యకర్తలు బత్తుల రమణమ్మ ,.అంబాల కోమల., మసిక రాధిక, శ్యామల, రజిత ,సుభద్ర ,రాధ, చంద్రకళ ,తదితరులు పాల్గొన్నారు.

# మేడారానికి పోటెత్తిన భక్తులు

..మిని జాతరకు ముందుగానె మొక్కులు

..గద్దెలపై పని చేయని సి,సి కెమేరాలు

..చోరీలకు పాల్పడుతున్న దొంగలు

..మహిళ భక్తుల మెడలో గొలు సులు, మగవాళ్లవి పర్సు లు

..పోలీసుల భద్రత లేక పోవడమే అదును చూసి



**తాడ్వాయి ప్రభాతవార్త (డిశంబర్ 26)** మేడారంలో రోజు రోజుకు భక్తుల రద్దీ పెరుగుతుంది. బుధ,గురు, ఆదివారాలలో భక్తులుపోటెత్తిపోతున్నారు. వేలసంఖ్య దాటుతున్నారు ఎండోమెంటు అదికారులు ఉన్నట్లయితె క్యూలైన్లలో పంపించేది. వాళ్లలేకపోవడంతో భక్తులు గుంపులు గుంపులుగ వెల్లడం మూలంగ, ఇబ్బంది కరంగ మారింది. తోక్కి సలాటకూడ జరుగు తుంది. ఇసుక వెస్తె రాలని విధంగ ఉంది భక్తులు పోటెత్తి పోతున్నారు. ప్రదాన అర్చిగేటు నుంచి గద్దెలదాక భక్తులను నియంత్రణ చేయవల్సి ఉంది. ఎండోమెంట్ అధికారులు క్యూలైన్లలో పంపించి నట్లయితె, తొక్కిసలాట లేకుండా దైవదర్శ నం సాఫిగ సాగుతుంది. ..చోరీలకు పాల్పడుతున్న దొంగలు,,!! గద్దెలపై భక్తుల రదీ పెరిగింది. ఇదే అదునుగ చేసుకుని, దొంగలుచోరీలకు పాల్పడు తున్నారను మేడారం వచ్చినభక్తులు వాపోతున్నారు. మహిళభక్తుల మెడలో గొలుసు లు తెంపడం, దేవతలనుదర్శ నం చేసెసమయంలొ మగవాల్ల వెనుకజేబులోని పర్సు లనుకొట్టెస్తున్నారని ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. గదాదెలపక్కనె కమండ్ కంట్రోల్ రూంఉన్నట్లేకాని భద్రతా లేకుండా పోయిందని భక్తులు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు గద్దెలు, ఐటిడీఏ క్యాంపు ఆఫీసుఎదుట రోడ్డు, చిలకలగుట్టరోడ్డు బాగారద్దీగ ఉంటుంది. ..గద్దెలపై పనిచేయని సిసికేమెరాలు ద్దెల పైపనిచేయనిసి సి కెమెరాలు ?అనేది ప్రశ్నార్థకంగ మారింది. అసలు ఎండొమెంట్ అధికారులు ఆలయ ప్రాంగనంలొ ఉండి భక్తులు బాగావస్తె నియంత్రనచేపిస్తు, గద్దెలపైన ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను అప్పుడప్పుడు పనిచేస్తున్నధి, లేనిది తనిఖీ చేసుకోవాలని అందరూ అంటున్నారు. భక్తుల్లొ ఈచోరీలభయం నెకొంది. భక్తులు ఇసుకపోస్తె రాలనివిధంగ ఉండడంతో ఇదెఅదునుగ చేసుకుని దుండగులు మహిళల మెడలోని గొలుసులు తెంపకపోవడం, మగవాల్ల జేబులోని పర్సు లను కొట్టేయడం చేస్తున్నారని, భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భక్తులగురించి ఎండొమెంట్ అధికారులు పట్టించు కుంటెకదా? పట్టణాలకెపరిమితం అయ్యరనె విమర్శ లువస్తున్నాయి. ఇప్పటికైన సిసికెమెరాలపనితనాన్ని సరిచేయలని భక్తులు కోరుతున్నారు. ..పోలీసుల భద్రతపేంచాలి!! మేడారంలొ పోలీసులభద్రత పెంచాలని భక్తులు కోరుతున్నారు బుధ,గురు, ఆది వారాలలో భక్తులు బాగావస్తున్నందున పోలీసుల భద్రతపెంచితె గద్దెలు, ఐటిడీఏక్యాంపు ఆఫీసు చిలకలగుట్ట, జంపన్నవాగు ఏరియలలో భక్తులు బాగాఉంటారు. భక్తులను నియంత్రించి నట్లయి తె దొంగలబెడద అనేదిజరుగ కుండా ఉంటుందని అంటున్నారు.

# భారత కమ్యూనిస్టు పార్టీకి నూరేళ్లు

వాడ వాడల రెపరెపలాడిన ఎర్రజెండా...

సిపిఐ పార్టీ జెండా ఆవిష్కరణలతో ఎరుపెక్కిన పల్లెలు..

**ములుగు జిల్లా క్రైమ్ (వెంకటాపురం) ప్రభాతవార్త** కమ్యూనిస్టు పార్టీ 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని 100 వ సంవత్సరంలో అడుగిడుతున్న సందర్భంగా వాడవాడలా మండల,పట్టణ,జిల్లా కేంద్రాల్లో ఎర్ర జెండాలు ఎగురవేసిన కమ్యూనిస్టు పార్టీ నాయకులు,భారత కమ్యూనిస్టు పార్టీ ప్రాముఖ్యతను వివరించారు. ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి తోట.మల్లికార్జునరావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల పేదల కోసం,కార్మికుల కోసం,కర్శకుల కోసం,శ్రామిక వర్గాల కోసం పుట్టి, ఎన్ని ఆటుపోట్లు ఎదురైన ఆదరక బెదరక భారత కమ్యూనిస్టు పార్టీ ఎర్రజెండా సాక్షిగా ముందుకు సాగిపోతుందన్నారు.భవిష్యత్ కమ్యూనిస్టు పార్టీలదేనని,పాలకులు ఎన్ని కుటిల కుయుక్తులు పన్నినా, ప్రజల కోసం పోరాటంలో వెనకడుగు వేయక ముందుకు సాగుతామని అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల పక్షాన ముందుండి పనిచేస్తామని తెలియజేసారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి శతవసంతాలలో అడుగుపెట్టిన సందర్భంగా జిల్లా నలుమూలలలో ఎర్రజెండా ఆవిష్కరించినారు.సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి తోట.మల్లికార్జునరావు జిల్లా అంతట పండగ వాతావరణంలో జెండా ఆవిష్కరణలు జరిగినట్లు తెలిపారు.వెంకటాపురంలో జిల్లా కార్యదర్శి జెండా ఎగురవేయగా వాజేడు మండలంలో ఆచంట ప్రసాద్, ఏటూరు నాగరంలో యండి నాసర్ భారత కమ్యూనిస్టు పార్టీ జెండా ఎగుర వేసినారు. ఈ కార్యక్రమంలో కట్ల.రాజు,ఏ.ఆదినారాయణ, జిల్. మల్లయ్య, బొల్లే నరసింహారావు, సిహెచ్, లక్ష్మినారాయణ, జి.రాము, కె.శ్రీనివాస్, బి.వెంకటేశ్వర్లు, భారత కమ్యూనిస్టు పార్టీ అభిమానులు, ముఖ్య కార్యకర్తలు భారత కమ్యూనిస్టు పార్టీ శతవసంతాలలో అడుగుపెట్టిన ఎర్రజెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి తోట.మల్లికార్జునరావు తెలిపారు.



## ఏటూరునాగారం వార్త

# అయ్యప్పస్వాముల ఆధ్వర్యంలో మహా అన్నదానం

ఏటూరునాగారం రూరల్, డిసెంబర్26 (ప్రభాతవార్త).



రామన్నగూడెం గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన శ్రీ హరిహర అయ్యప్ప స్వామి కుటీర మలధారణ స్వాములు గురువారం రోజున మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గురు స్వామి అల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి విగ్రహానికి గురువారం రోజున తెల్లవారు జామున అభిషేకాలు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమానికి అయ్యప్పస్వాములతో పాటు గ్రామంలోని భక్తులు అధిక సంఖ్యలో పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి ఆశీస్సు లు పొందారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి మహా అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. అయ్యప్ప స్వాముల మహా అన్నదాన కార్యక్రమానికి అధిక సంఖ్య లో జనం రావడంతో ఆలయ ప్రాంగణం అయ్యప్పస్వామి శరణుఘోష తో మార్మోగింది. ఈ మహా అన్నదాన కార్యక్రమం లో గురు స్వామి అల్లి శ్రీనివాస్, స్వాములు సాంగోజు మాధవచారి, బొల్లే ఆదినారాయణ, గార మహేష్, ఆకుల రంజిత్, అల్లి రంజిత్, బొల్లే అర్జున్, పల్లా మహేష్, కుమారస్వామి, సురేష్, రమేష్, తదితర మలధారణ స్వాములతో పాటు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తండ్రి దశదినకర్మ రోజున కొడుకు ఆకస్మిక మృతి

సుమన్ మృతి బాధాకరం

గ్రామీణ గ్రంథాలయ రూపకర్త పెండ్యాల సలేంద్రం

**ములుగు, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** తండ్రి దశదినకర్మ రోజునే కొడుకు ఆకస్మిక మృతి చెందిన సంఘటన ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేట గ్రామంలో గురువారం జరిగింది. ఈ సంఘటనలో కారు పోతుల సుమన్ మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. తెలిసిన వివరాల ప్రకారము సుమన్ తండ్రి కార్పోతుల యాదగిరి గత కొన్ని ఏళ్లు గా తీవ్రమైన అనారోగ్యంతో సతమతమవుతూ ఇటీవల మరణించాడు. గురువారం రోజున అతని దశదినకర్మ సందర్భంగా కర్మకాండ నిర్వహించిన కుమారుడు ఇంటికి వచ్చిన తర్వాత బంధుమిత్రులు భోజనం చేస్తున్న సమయంలో ఆయన ఇంట్లోకి వెళ్లి ఆకస్మికంగా మృతి చెందాడు. బహుశా అతనికి గుండెపోటు రావడంతో మృతి చెందాడని పలువురు పేర్కొంటున్నారు. కారు పోతుల సుమన్ లక్ష్మీదేవి పేట గ్రామీణ గ్రంథాలయం యొక్క లైబ్రేరియన్ గా గత కొన్ని సంవత్సరాలు నిస్వార్ధంగా సేవలందించారు. సుమన్ మృతి బాధాకరం గ్రంథాలయ రూపకర్త పెండ్యాల సలేంద్రం కారు పోతుల సుమన్ ఆకస్మిక మృతి చాలా బాధాకరమని గ్రామీణ గ్రంథాలయ రూపకర్త పెండ్యాల సలేంద్రం అన్నారు. అనారోగ్యం బారిన పడిన తల్లిదండ్రులకు అన్ని తానే చూసుకుంటున్న సుమన్ మృతి చెందడాన్ని గ్రామస్తులు సైతం విచారం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో మృతుడి తల్లిని తన సోదరుని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు.

# అనారోగ్యంతో ఐటిడీఏ ఉద్యోగిమృత్తి

తాడ్వాయిలో విషాద చాయలు

..దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన తోటి ఉద్యోగులు

**తాడ్వాయి ప్రభాతవార్త డి(శంబర్ 26)** మండలకేంద్రమైనతాడ్వాయికి చెందిన మోకాళ్లలక్ష్మి అనారోగ్యంతో గురువారం మృత్తిచెందింది. పైతాడ్వాయిలోని కాలనిలొ ఉంటున్నారు. ఆమె చాలా కాలంగా ఐటిడీలొ ఉద్యోగంచేస్తున్నారు. ప్రతీరోజుతాడ్వాయి నుంచి అప్ అండ్ డౌన్ చేసెది. కొద్దిరోజులుగ అనారోగ్యానికి గురైంది. లక్ష్మికి ముగ్గరుకుతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు. అన్నివర్గాలప్రజలతొ నోట్లోనాలుక వలెఉంటుంది. ఆమెమృతితొ తాడ్వాయి, ఎస్టికాలనీ, లోవిశాదచాయలు అలముకున్నాయి. ఐటిడీఏ ఉద్యోగులుసైతం తోటిఉద్యోగస్తురాలు మృతితో ఇక్కడసైతం విషాదంనెలకొంది. ఐటిడీఏఉద్యోగులు పరమార్శించి సానుబూతిని తెలిపారు.

# ఘనంగా వేం పుట్టినరోజు వేడుక



నెల్లికుదురు,డిసెంబర్ 26, ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు,మహబాద్ మాజీ శాశన సభ్యులు వేం నరేందర్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు ఎదెళ్ళ యాదవరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.గురువారం వేం నరేందర్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలకు స్దానిక ఎమ్మెల్యే డా.మురళినాయక్ ముఖ్య అతిధిగా,కేసముద్రం మార్కెట్ చైర్మెన్ గంట సంజీవరెడ్డితో కలిసి హాజరై జన్మధిన కేక్‌ను కట్‌చేశారు.అనంతరం పార్టీ శ్రేణులు స్వీట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు,మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్‌గౌడ్,నెల్లికుదురు గ్రామశాఖ అధ్యక్షులు రత్నపురం యాకయ్య,తూళ్ళ ప్రణయ్,ఆకుల నాగయ్య,రంగస్వామి,సట్ల యాకయ్య,ఆకుల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

**ఇనుగుర్తి** ః మండల కేంద్రంలోని కాంగ్రేస్ పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ సలహదారులు వేం నరేందర్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లీ సతీష్ కేక్‌ను కట్‌చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షులు గంజి రాజేందర్‌రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు ఓర్రె కవిత,మార్కెట్ డైరెక్టర్ రాము,రావుల మల్లేషం గౌడ్,మామిడి జనార్ధన్,జిల్లా నాయకులు చిన్నాల కట్టయ్య,గుజ్జునూరి బాబురావు,బైరు శ్రీనివాస్,కొట్టం మహేందర్,కొయ్యేడి యాకాంతం,మర్ద హరికృష్ణ,కాలేరు శివాజీ,ఇస్లావత్ చందూ,పాషా వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలోనే...

### విద్యుత్ అధికారుల నిర్లక్ష్య(ం)మా..?

### తీగెలు తెగి విద్యుత్ సరఫరా బంద్

నెల్లికుదురు,డిసెంబర్ 26, ప్రభాతవార్త

భస్టాండ్ సమీప పరిసరాల్లో విద్యుత్ తీగెలు తెగి విద్యుత్ సరఫరా బంద్ కాగా,ససరిచేసె విద్యుత్ అధికారులు స్పందించక,మండల కేంద్రంలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్య(ం)మా..! కన్నులకు కట్టినట్టు కనపడ్తుండటం విశేశం.వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలోని 2వ వార్డు పరిధిలో విద్యుత్ బల్బులు వెలగడం లేదని వారు ప్రజలకు ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో ట్రాన్సుఫార్మర్ ఏర్పాటు చేసె సమయంలో కేబుల్‌వైరు లాగడంతో ప్రస్తుతం వైరు తుప్పుపట్టి పలుమార్లు గృహాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయిన సంధర్భాలు అనేక ఉన్నాయని కాలని వాసులు వాపోతున్నారు.భస్టాండ్‌కు సమీపంలో ఉన్న ఈ వీధిలో వీధి దీపాలు లేకపోవడం రాత్రి వేళల్లో వీది కుక్కలు,పాముల భయంతో ప్రజలు బయటకు వెళ్ళాలంటేనే భయపడ్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయమై గ్రామపంచాయతీ అధికారులను ప్రజలు సంప్రదించగా,విద్యుత్ అధికారులు నూతనంగా విద్యుత్ తీగెలు ఏర్పాటు చేస్తె తాము వీధి దీపాలు అమర్చుతాయని చెపుతున్నారన్నారు.ఇప్పటికై విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వీడి 2వ వార్డులో విద్యుత్ తీగెలు ఏర్పాటు చేసి,విద్యుత్ కాంతులను అందించి విష సర్పాలు,వీది కుక్కల నుండి రక్షించాలని కోరుతున్నారు.మండల కేంద్రంలోనే ఈలాగే ఉంటే పల్లెల్లో విద్యుత్ అధికారుల పనితీరు ఏలా ఉంటుందోనని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## అధిక ధరలకు మద్యం విక్రయాలు

### -పట్టించుకొని ఎక్సైజ్ అధికారులు

బయ్యారం,డిసెంబర్26,ప్రభాతవార్త:

బయ్యారం మండలంలో 250బెల్టుషాపులను నడిపిస్తూ మద్యం వ్యాపారులు అడ్డుఅదుపు లేకుండా అధిక ధరలకు విక్రయిస్తూ సామాన్యుని గుల్ల చేస్తున్నారని న్యూడెమోక్రసి బయ్యారం సబ్‌డివిజన్ కార్యదర్శి మోకాళ్ల మురళీకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని కంబాలపల్లిలో బెల్టుషాపులను రద్దు చేయాలని మహిళలతో కలసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైన్‌షాపుల యాజమాన్యం ఒక్కొ మద్యం సీసాకు ఎమ్మార్పి ధర కంటే 20నుండి 30 అధనంగా వసూలు చేస్తున్నారని దీంతో బెల్టుషాపుల వారు మరో 20అధనంగా వసూలు చేస్తున్నారని అన్నారు. మద్యం వ్యాపారులు సిండికేట్ అయి సామాన్య ప్రజలను విచ్చలవిడిగా దోచుకుంటు న్నారన్నారు. వైన్‌షాపుల వారు రోజు ఆటోలలో మండలంలోని పలు గ్రామాలకు మద్యాన్ని తరలిస్తున్నారని ఆరోపించారు. ప్రజలను ఆర్ధికంగా, ఆరోగ్య పరంగా దెబ్బతీస్తున్నా ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని తక్షణమే సిండికేట్ మద్యం వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని లేనియెడల పెద్దఎత్తున ఆందోళన చెస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మేకపోతుల నాగేశ్వరరావు, బానోత్ నర్సింహా, గంగారపు బిక్షపతి, చింతా కృష్ణ, చంద్రయ్య, భూక్య రాము, కుక్కమూడి జనార్ధన్, పూనెం వెంకటేశ్వర్లు, కంబాలపల్లి గ్రామ మహిళలు పాల్గొన్నారు.



## ఎల్‌హెచ్‌పిఎస్ సభను విజయవంతం చేయాలి

మహబూబాబాద్,డిసెంబర్26,ప్రభాతవార్త:



ఎల్‌హెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో జనవరి 5న తలపెట్టిన ఛలో మహబూబాబాద్‌ను విజయవంతం చేయాలని ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసునాయక్ పిలుపునిచ్చారు. గురువారం సంబందిత కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ సంఘం జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్ అధ్యక్షతన జరిగే ఈ సభలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి గిరిజన లంబాడిల సమస్యలు, హక్కుల సాధనకై కార్యాచరణ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లంబాడిల మాతృభాష అయిన బోర్‌బోలిని గుర్తించి రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్‌లో చేర్చాలన్నారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ వర్గీకరణలో క్రిమిలేయర్‌ను తొలగించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం సమగ్ర కుల గణన చేపట్టి శాస్త్రీయమైన ఫలాల పంపిణీ చేయాలన్నారు. గిరిజనులకు జనాభా దామాషా ప్రకారం రాష్ట్రంలో 12శాతం, కేంద్రంలో 14శాతం రిజర్వేషన్ పెంచి రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యుల్లో చేర్చాలన్నారు. ఎస్టిల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన సబ్‌ప్లాన్ నిధులను వెంటనే విడుదల చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలన్నారు. తదితర గిరిజన హక్కుల సాధనకై లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో గిరిజన సామాజిక చైతన్య వేధిక ఐక్య సంఘాలతో ఈ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూక్య శ్రీనునాయక్, బిక్షంనాయక్, హతిరాంనాయక్, రమేష్‌నాయక్, రాజేందర్, మునేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వేం నరేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

గార్ల, డిసెంబర్26 ప్రభాతవార్త:



మండల కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ముఖ్య సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేం నరేందర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం స్థానిక నెహ్రూసెంటర్‌లో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ధనియాకుల రామారావు, మండల కాంగ్రెస్ నాయయకులతో కలిసి ఆయన జన్మదిన కేక్‌ను కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు భవిష్యత్‌లో ఆయురారోగ్యాలతో, మరెన్నో ఉన్నత పదవులు అలంకరించి రాష్ట్రంలో ప్రజాసేవకు అంకితమై ప్రజల హృదయాల్లో గొప్ప స్థానాన్ని నిలుపుకోవాలని అకాంక్షించారు. ఇల్లందు మాజి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ భూక్య నాగేశ్వరావు, జిల్లా యూత్ నాయకులు షేక్ యాకూబ్‌పాష, యూత్ కాంగ్రెస్ అద్యక్షులు గుగులోత్ శ్రీనునాయక్, మండల నాయకులు బాణోత్ హథిరాంనాయక్, కుసుకుంట్ల ఉపేందర్‌రెడ్డి, సురేందర్, జాని, రమేష్, తదితరులున్నారు.

# తొర్రూరు వార్త

## 100సంవత్సరాల్లోకి భారత కమ్యునిష్టు పార్టీ

నెల్లికుదురు,డిసెంబర్ 26, ప్రభాతవార్త



భారత కమ్యునిష్టు పార్టీ ఆవిర్భవించి 99సంవత్సరాలు పూర్తి చేసుకుని వంద సంవత్సరాల్లోకి అడుగిడుతున్నట్లు భారత కమ్యునిష్టు మండల కార్యదర్శి బైస స్వామి అన్నారు.గురువారం మండల కేంద్రంలో పార్టీ గద్దె వద్ద 100సంవత్సరంలోకి అడుగిడుతున్న సంధర్భంగా జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...నాడు నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేఖంగా భూమికోసం,భుక్తికోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం లక్షలాధి ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర భారత కమ్యునిష్టు పార్టీకి ఉందన్నారు. సిపిఐ సీనియర్ నాయకులు చీకటి సోమయ్య,చిర్ర వెంకటేశ్వర్లు,వెంకట్‌రెడ్డి,సత్యనారాయణ,గంట నాగన్న, రఫీ, సలీం ,రాజేష్,ఇత్తారి,పద్మ,సుధాకర్‌రెడ్డి,శ్రీరామ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో దాశరథి గ్రంథాలయం

చిన్నగూడూరు,డిసెంబర్26,ప్రభాతవార్త


తెలంగాణలో జన్మించిన గణనీయ వైతాళికులలో మహాకవి దాశరథి. తెలంగాణ విముక్తికై కారాగార శిక్ష అనుభవించి లక్ష్యాన్ని సాదించిన స్వాతంత్రోద్యమ కవి సింహం దాశరథి జన్మించిన గడ్డ చిన్నగూడూరు. ఆ గొప్ప కవి దాశరథి పేరుమీదుగా 2012లో దాశరథి గ్రంథాలయాన్ని ప్రారంభించారు. మొదటగా 200సాహితి పుస్తకాలతో ప్రారంభమైన ఈ గ్రంథాలయం క్రమేపి 1000పుస్తకాలను కమిటీ ఆధ్వర్యంలో సేకరించి గ్రంథాలయంలో భద్రపరిచారు. మహబూబాబాద్ జిల్లాకేంద్రం నుండి పేపర్లు రావడంతో సాహితి ప్రియులు, విద్యార్థులు, యువకులు గ్రంథాలయానికి వచ్చి చదువుకునేవారు. పోటీ పరీక్షలు రాసేవారికి ఎంతగానో ఉపయోగపడేది. అంతటి వైభవంగా వెలుగొందిన గ్రంథాలయం నేడు శిథిలావస్థకు చేరుకుంది.

**శిథిలమైన గ్రంథాలయం**

దాశరథి గ్రంథాలయం 2022లో శిథిలావస్థకు చేరి భవనం కూలడంతో గ్రంథాలయాన్ని మూసివేశారు. మండలకేంద్రంలో గ్రంథాలయం మూతపడడంతో యువత మొబైల్‌కు అలవాటు పెరుగడం వలన మండలంలో గ్రంథాలయం మాట వినిపించకుండా పోతుంది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు గ్రంథాలయం భవనం నిర్మించి యువత భవితకు బాటలు వేయాలని గ్రామస్థులు కోరుకుంటున్నారు.

**దాశరథి గ్రంథాలయ చైర్మన్ గాడిపల్లి సత్యనారాయణ**

దాశరథి పేరు మీదుగా ఏర్పాటు చేసిన దాశరథి గ్రంథాలయం 2022లో శిథిలావస్థకు చేరడంతో మూసివేయడం జరిగింది. గ్రంథాలయంలోని నాటి పుస్తకాలను భద్రపరిచాము. అప్పటి నుండి గ్రంథాలయ పునర్నిర్మాణం కోసం అనేక మంది పెద్దలను కలువడం జరిగింది. మహబూబాబాద్ జిల్లా కలెక్టర్‌గా ఉన్న శశాంక దాశరథి గ్రంథాలయ పునర్నిర్మాణానికి సహకరిస్తామని చెప్పారని కాని వారు బదిలీపై వెళ్లారు. ప్రజాప్రతినిధులు, అధికారులు చోరవ చూపి గ్రంథాలయ పునర్నిర్మాణం చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.



# అంబేద్కర్ ఒక చరిత్రకారుడు అపార మేధావి బహుముఖ ప్రజ్ఞాశాలి..

**అంబేద్కర్ ఆశాయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి....**

**అంబేద్కర్ విగ్రహ భూమి పూజలో నాయకులు**

ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండలలో ని దామెర గ్రామంలో గురువారం రోజున గ్రామ శాఖ అధ్యక్షులు గుర్రపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కోసం భూమి పూజ చేసినారు. ఈ పూజ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు మేకల చేరాలు. విహెచ్ పి. రాష్ట్ర నాయకులు సాతూరి వెంకన్న తూముల సదానందం. చెప్యాల ప్రకాష్ కండే చెంక్రపాని జిల్లా నాయకులు సాతురి రాజమోళి డివిజన్ నాయకులు గొర్రె థామస్ మండల నాయకులు సాతురి చంద్రమోళి హాజరై ఈ సందర్భంగా మాట్లాడారు వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఒక చరిత్రకారుడు ఒక తత్వవేత్త అని భారత రాజ్యాంగ నిర్మాత అని ప్రపంచ దేశాలు అతని రచనలను కొనియాడుతూ ప్రతి గ్రామంలో ఎస్సీ ఎస్టీ బీసీ లే కాకుండా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ప్రతి ఒక్కరు కృషిచేసి ఆశాయ సాధన కోసం పాటుపడాలని అన్నారు అన్ని కులాలకు న్యాయపరమైన సేవలను ప్రభుత్వాలు అందించాలని బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో సేవలు అందించిన చరిత్ర అంబేద్కర్ ది అని ఆయన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని కొనియాడుతూ మండలంలో ప్రతి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం అదృష్టంగా భావించుకోవచ్చని అని ఈ సందర్భంగా అన్నారు.. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గుర్రపు శ్రీనివాస్ తో పాటు మాజి అద్యక్షులు సాతురి కుమార్ (లాడెన్) కాడారి జేపాల్ పోడేటి రమేష్ సాతూరి కుమార స్వామి మంద రవీందర్ గౌడ్ గొర్రె






ప్రవీణ్ మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ సాతూరి సదానన్నద సాతూరి శంకర్ సాతూరి శ్రీకాంత్ అల్లెపు రాజు జి .శ్రీనివాస్ గొర్రె తిరుపతి అంబిర్ శ్రీనివాస్ నాయకులు చల్ల రవీందర్ రెడ్డి పిల్లల నరేందర్ గొర్రె ఆద్నా. గొర్రె. మహేందర్ కడారి బిక్షపతి కాడారి. రాజేందర్ రాం సింగ్ ఎడ్ల మహేందర్ రెడ్డి మంతుర్తి సమ్మయ్య యాదవ్ బాల ఎల్లయ్య మరియు అంబేద్కర్ వాదులు తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా సిపిఐ ఆవిర్భావ దినోత్సవం

**కమ్యూనిస్టులతో మావోయిస్టులు ఐక్యం కావాలి**

**ప్రపంచ దేశాలలో పోరాట పార్టీ లే ప్రత్యాయన**

**కార్పొరేట్ పార్టీలతో దేశానికి నష్టం: రాష్ట్ర సిపిఐ నాయకులు తక్కల్లపల్లి శ్రీనివాసరావు**

*భీమదేవరపల్లి డిసెంబర్ 26 ప్రభాతవార్త:*

సిపిఐ సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవం సిపిఐ కామ్రేడ్స్ ఘనంగా నిర్వహించారు. గురువారం రోజున మండల సిపిఐ కార్యదర్శి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి ముఖ్యఅతిథిగా హాజరై సిపిఐ జెండా ఆవిష్కరించి అనంతరం తక్కలపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ కమ్యూనిస్టులతో మావోయిస్టు ఐక్యమై పోరాడితే మంచి రోజులు పేదలకు వస్తాయని అన్నారు. పోరాటాల పార్టీ సిపిఐ అని దున్నేవాడికేభూమి అని భూ పోరాటాలు యువకులకు ఉద్యోగ కల్పన కల్పించాలని, నాణ్యమైన విద్య వైద్యంపేదల కందాలని, అనేక సమస్యల కోసం పేదవాడి అభివృద్ధి పోరాటాలు చేసిన పార్టీ సిపిఐ అని కొనియాడారు. దేశంలో కార్పొరేట్ పార్టీలైన బిజెపి కాంగ్రెస్ లే ప్రభుత్వంలో ఉండి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసి కార్పోరేట్ వ్యవస్థను ఏర్పరుస్తున్నాయని పేదవాడి కడుపు కొడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ దేశాల్లో కార్పొరేట్ వ్యవస్థలతో శ్రీలంక బ్రిటన్ లాంటి దేశాల్లో నష్టం వాటిల్లడంతో కమ్యూనిస్టు పార్టీలే ప్రత్యాయనంగా మారని అన్నారు. ఈ కార్యక్రమంలో కొ0గల రామచంద్ర రెడ్డి జుర్రు సంపత్ ఆదరి రమేష్ సంజీవరెడ్డి కృష్ణారెడ్డి బాలరాజు తిరుపతి ఉప్పలయ్య మాసంగి స్వరూప రంజిత్ మద్ది శీను అరుణ్ తదితరులు పాల్గొన్నారు




## సేవాభావంతో పదవులకు పేరు తేవాలి

*గూడూరు, డిసెంబర్ 26, ప్రభాతవార్త*

ఎవరు ఏ పదవిలో ఉన్నా సేవాభావంతో ఆ పదవులకు పేరు తేవాలని రెడ్డి సంఘం ప్రతినిధులు అన్నారు. గూడూరులో గురువారం రెడ్డి సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రసిడెంట్‌గా కొనసాగుతున్న సంఘ ప్రధాన కార్యదర్శి బీరం శ్రీపాల్‌రెడ్డిని, నెక్కొండ వ్యవసాయమార్కెట్ వైస్‌చైర్మన్‌గా ఇటీవల నియామకమైన మండలంలోని సీతానాగారం గ్రామవాసి ఎడ్ల నరేష్‌రెడ్డిలను సంఘ ప్రతినిధులు శాలువాలతో సన్మానించారు. అదేవిధంగా ప్రస్తుతం ఏ ప్రజాప్రతినిధిగా పదవిలో లేకున్నా మాజీ ప్రజాప్రతినిధిగా, కాంగ్రెస్‌పార్టీ జిల్లా కార్యదర్శిగా ఉన్న వాంకుడోతు కొమ్మాలు ఇటీవల నెల రోజులుగా పట్టణంలో కోతుల బెడద నుండి ప్రజలకు విముక్తి కలిగించేందుకు తన స్వంత డబ్బు వెచ్చించి శ్రమిస్తున్నందున ఆయనను అభినందిస్తూ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, సాయిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మణ్‌రెడ్డి, ఆర్ వెంకట్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, బ్రహ్మారెడ్డి, సాంబరెడ్డి, పాల్గొన్నారు.



## వేం జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

*కేసముద్రం, డిసెంబర్ 26, ప్రభాతవార్త*

ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో గురువారం కేసముద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డికి ముక్తకంఠంతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు, కార్యకర్తలు పరస్పరం కేక్ తినిపించుకొని సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, సీనియర్ నాయకుడు గుగులోతు దస్రునాయక్‌తో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.






## ఇందిరమ్మ ఇళ్ల కై సర్వే

*భీమదేవరపల్లి డిసెంబర్ 26 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు



అధికారులు సర్వే చేపట్టారు. గురువారం రోజున మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్ లో పంచాయతీ కార్యదర్శి పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో సర్వేలో భాగంగా ప్రజాపాలన సమాచార ఆధారంగా ఆధార్ కార్డు తో ఇంటింటికి సర్వే చేపట్టి ఆన్లైన్లో సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందిస్తున్నామని పంచాయతీ సెక్రెటరీ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది అయినా మాడుగుల బాబు మహిళా సంఘం సిఐలు అలుగు పద్మ రంజిత్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు

## ఉరి వేసుకుని భార్యా భర్తలు మృతి

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు**

ప్రభాత వార్త వరంగల్ క్రైమ్





వరంగల్ నగరంలోని గిర్మాజీపేట లక్ష్మిపురం కు చెందిన ఓని రమేష్, 35 సంవత్సరాలు.. అతని భార్య తిరుపతమ్మ 30 సంవత్సరాలు.. కులం ఎరుకల, వీరికి ఇద్దరు మగపిల్లలు గౌతమ్ 12 సంవత్సరాలు, గణేష్ 7 సంవత్సరాలు సంతానం కలరు. బుధవారం తేదీ: 25.12. 2024 రాత్రి భార్యాభర్తలు గొడవపడి క్షణికావేశంలో వారు నివాసం ఉంటున్న ఇంటిలో రాత్రి పిల్లలు నిద్ర పోయాక భార్యాభర్తలు ఉరివేసుకొని చనిపోయినట్లు మృతుడు రమేష్ సోదరుడైన ఓని ఎల్లాస్వామి స్థానిక ఇంతే జార్గంజ్ పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇచ్చారు. ఈ మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టామని స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎంఎ షుకూర్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## వేడుకల్లో మాజీల సందడి

*గూడూరు, డిసెంబర్ 26, ప్రభాతవార్త*

మండలంలో గురువారం రెండు చోట్ల జరిగిన శుభ కార్యాల్లో మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొని సందడి చేసారు. మండలంలోని గుండెంగ శివారు చర్లతండాలో జాను గృహంలో జరిగిన వివాహవేడుకలో, గూడూరు శివారు కలకత్తతండాలో కటార్‌సింగ్ ఇంట్లో జరిగిన నిశ్చితార్థం వేడుకల్లో మహబూబాబాద్ మాజీ ఎంపి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ కూడా కలకత్తతండాలో జరిగిన వేడుకలో పాల్గొని నిశ్చితార్థం జరిగిన జంటను ఆశీర్వదించారు. ఈ మాజీ ప్రజాప్రతినిధుల వెంట ఆ పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

# ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా మహేందర్ - ఉమర్

*జనగామ టౌన్, డిసెంబరు 26 ప్రభాతవార్త :*

ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా జనగామ జిల్లాకు చెందిన చివర్ల మహేందర్, ఎండి.ఉమర్‌లను నియమించారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) రాష్ట్ర మహాసభలు సిద్దిపేట జిల్లాలో ఘనంగా నిర్వహించారు. ఏబీవీపీ రాష్ట్ర మహాసభలలో విద్యారంగ తీర్మానాలతోపాటు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యవర్గంలో జనగామ జిల్లాకు చెందిన మహేందర్, ఎండి.ఉమర్ కమిటీలోకి తీసుకుంటున్నట్టు రాష్ట్ర అధ్యక్షుడు డా. జానారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు ఒక ప్రకటన లో తెలిపారు. చివర్ల మహేందర్ జనగామలోని ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో బీకాం ఫస్ట్ ఇయర్ చదువుతుండగా, ఎండి.ఉమర్ జనగామలోని ఒక ప్రైవేట్ కళాశాలలో బిజెడ్‌సి మొదటి సంవత్సరం





చదువుతున్నారన్నారు. గతంలో వీరు కళాశాల ప్రెసిడెంట్‌గా నగర ఉపాధ్యక్షులుగా పనిచేశారని రాబోయేరోజులలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జనగామలో ఉన్నత స్థానాలకు తీసుకెళ్తారని విద్యారంగ సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్వహిస్తారని నమ్మకంతో రాష్ట్ర కార్యవర్గంలోకి వీరిని తీసుకుంటున్నట్టు రాష్ట్ర అధ్యక్షులు, కార్యదర్శి తెలిపారు. అనంతరం నూతన రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనటువంటి మహేందర్, ఉమర్ మాట్లాడుతూ కళాశాలలో చిన్న కార్యకర్త స్థాయి నుండి ప్రతినిత్యం మమ్మల్ని ప్రోత్సహిస్తూ మాయొక్క ప్రతిభను గుర్తించి మాకు ఒక అవకాశం ఇచ్చినటువంటి జనగామ జిల్లా కన్వీనర్ తోట హృతిక్‌సాయి, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులకు, తోటి కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజులలో విద్యారంగ సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్వహించి జనగామ జిల్లాలోనే ఏబీవీపీని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తామని తెలిపారు. నూతనంగా ఎన్నికైనటువంటి మహేందర్, ఉమర్‌లకు నితిన్, నితీష్, వంశీ, కార్తీక్ తదితరులు అభినందనలు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*బచ్చన్నపేట, డిసెంబరు26 ప్రభాతవార్త :*



పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 1986-87 జిల్లా పరిషత్ పాఠశాల కొన్నే బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం రేణుకాఎల్లమ్మ దేవాలయం భువనగిరి దగ్గర నిర్వహించారు. 37సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత అందరూ ఒక్కచోట చేరి వారి గతస్మృతులు గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, బాల్‌రెడ్డి , మల్లారెడ్డి, నారాయణ, నరసింహారెడ్డి, భిక్షపతి, రమేష్, అశోక్, అయోధ్య, రవీందర్, రమణ, సరస్వతి, ఉమ, దేవేంద్ర, లక్ష్మీ, కేశమ్మ, ధర్మజ్జ, కవిత తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందచేత

*దేవరుప్పుల, డిసెంబరు 26 ప్రభాతవార్త :*



ధర్మాపురం లక్ష్మణ్‌తండాకు చెందిన హర్వెస్టార్ ట్రాక్టర్ డ్రైవర్ బానోతు రాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్‌పై నుండి పడి మృతిచెందాడు. గురువారం హార్వేష్టర్ ట్రాక్టర్ యూనియన్ సభ్యులు వారి కుటుంబాన్ని పరామర్శించి రూ. 26వేలు ఆర్థిక సహాయాన్ని బానోతురాజు కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో హార్వెస్టర్ యూనియన్ అధ్యక్షుడు నాగరాజు, ఉపాధ్యక్షుడు రమేష్, యాకన్న, అఖిల్, రవి, ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడు వీరన్న, ట్రాక్టర్ ఒనర్స్ వీరు నాయక్, రవి, జేహిందర్, మహేష్, వీరన్న కిషన్, దేవ, సంజీవ, వాసు, జాంబ రమేష్, మిట్యా అశోక్, భద్రు, శ్రీను, రవి, రాంచంద్రు, వెంకన్న, ప్రశాంత్ కుమార్, రవీందర్, పర్సు, శాంక్రు, నరేష్, విరేష్, అనిల్, రమేష్, రవి, మల్య తదితరులు పాల్గొన్నారు.

## నిషేదిత గుడుంబా పట్టివేత

*తరిగొప్పుల, డిసెంబరు 26 ప్రభాతవార్త :*

మండలపరిధిలోని బొత్తలపర్రె గ్రామంలో గురువారం పోలీసులు తనిఖీ నిర్వహిస్తుండగా అదే గ్రామానికి చెందిన భూక్య సమ్మి (50) అనే మహిళ ప్రభుత్వ నిషేధిత గుడుంబా తయారీ చేసి విక్రయిస్తుందని సమాచారం తెలుసుకొని ఆమె వద్ద 4లీటర్ల సారా పట్టుకొని సీజ్ చేసి సమ్మిపై కేసునమోదు చేయడం జరిగిందని ఎస్ఐ జి.శ్రీదేవి తెలిపారు. ప్రభుత్వ నియమాలను ఎవరైనా అతిక్రమిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్ట్ దుర్మార్గమైన చర్య

*జనగామ, డిసెంబరు 26 ప్రభాతవార్త :*



ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్ట్ దుర్మార్గమైన చర్య అని బీఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ రావుల తిరుమల్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో ఖండించారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ వైఖరిని ప్రశ్నిస్తున్నందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఇలా అక్రమ అరెస్టులు చేయిస్తుందని, హామీల అమలుకోసం ప్రశ్నిస్తున్న నాయకులపై అరెస్టులు, అక్రమ కేసులు పెట్టి వేధించాలని చూస్తున్నారని, నోటీసులు కూడా ఇవ్వకుండా అరెస్టులు చేస్తున్నారన్నారు. అరెస్టులకు భయపడేవారు ఎవరూ లేరని ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్ట్ దుర్మార్గమైన చర్య అని, శ్రీనివాస్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్‌చేశారు.

## ఆలయ ప్రధాన అర్చకులు అద్దంకి తాతాచార్యులు మృతి

*లింగాలఘణపురం, డిసెంబరు26 ప్రభాతవార్త :*



లింగాలఘణపురం మండలం నెల్లుట్ల గ్రామ శివారు శ్రీనివాస కాలనీ దాసాంజనేయ ఆలయప్రధాన అర్చకులు శ్రీమాన్ అద్దంకి తాతాచార్యులు(64) గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. జనగామ జిల్లా పాలకుర్తి మండలం శాతపురానికి చెందిన తాతాచార్యులు గత 20 సంవత్సరముల నుండి జనగామ పట్టణ ఏబీవీ కళాశాలలో సంస్కృత అధ్యాపకులుగా విధులు నిర్వర్తించారు. ఆయన పార్థివదేహానికి శ్రీనివాస కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు చెట్టిపల్లి నరేందర్‌రెడ్డి, పాశం శ్రీనివాస్ కార్యవర్గంతోపాటు ఎ.బి.వి. జూనియర్ జూనియర్ కళాశాల యాజమాన్యం సంజీవరెడ్డి, నరసింహారావు, అధ్యాపకులు విద్యార్థులు ఘనంగా నివాళులు అర్పించారు.

## ఎన్నికల హామీలను అమలు చేయాలి

*మరిపెడ, ప్రభాతవార్త,*

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేయాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మున్సిపాలిటి కేంద్రంలో ఇంటింటా సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా ఎన్నికల హామీలను ఏ ఒక్కటి పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి పునరాలోచన చేసి ఇచ్చిన హామీలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలన్నారు. నిరుపేదలకు ఇళ్ల స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి వ్వాలన్నారు. లేనియెడల సంఘం ఆధ్వర్యంలో ఐక్య పోరాటాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల అధ్యక్షురాలు కొక్కు శ్రీదేవి, ఐద్వా మండల నాయకురాలు బాణాల రాజన్న, ఎల్లమ్మ, వెంకటమ్మ, అరుణ, రజిత తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త
జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం



## రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారులకు జనగామ జిల్లా కలెక్టరేట్‌లో దుస్తులను పంపిణీ చేశారు. రాష్ట్రస్థాయి క్రీడల్లో ఎంపికైన క్రీడాకారులకు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు పెద్ది వెంకటనారాయణగౌడ్ బహుకరించిన దుస్తులను జనగామ జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ తోపాటు పెద్దినారాయణగౌడ్ చేతుల మీదుగా గురువారం క్రీడాకారులకు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి వెంకటరెడ్డి, వ్యాయామ విద్యఉపాధ్యాయ సంఘ సభ్యులు మనోజ్‌కుమార్, హనుమంతరావు, అశోక్‌కుమార్, చందర్, శ్రీనివాస్, రమాదేవి, దిలీప్‌కుమార్, నరేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్టు కక్షపూరిత రాజకీయమే

**- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి**

*జనగామ టౌన్, డిసెంబరు 26 ప్రభాతవార్త :*



తెలంగాణ ఉద్యమ కారుడు, ఉస్మానియా ఉద్యమ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్ట్ చేయడం కేవలం కక్షపూరిత రాజకీయమేనని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి తీవ్రంగా ఖండిస్తూ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. నిత్యం రేవంత్‌రెడ్డి ప్రభుత్వంకు వ్యతిరేకంగా అన్ని విషయాల్లో పోరాటం చేస్తూ ప్రజలతో పాటు దళిత గిరిజన సోదరులకు అండగా ఉంటున్నందుకు అన్యాయంగా, అక్రమంగా దాదాపు 12సెక్షన్‌లు పెట్టారని విమర్శించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఎవరూకూడా ఈ విధంగా పెట్టలేదని గుర్తు చేశారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కక్షపూరిత చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, వెంటనే ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను వెంటనే విడుదల చేయాలనీ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## భాజపా బలోపేతానికి కృషిచేయాలి

*బచ్చన్నపేట, డిసెంబరు26 ప్రభాతవార్త :*



బీజేపీపార్టీ కార్యకర్తలు గ్రామస్థాయిలో బీజేపీ సభ్యత్వాలనుపెంచి భాజపా బలోపేతానికి కృషి చేయాలని పార్టీ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి సౌడ రమేష్ అన్నారు. గురువారం మండలకేంద్రంలో భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశానికి బీజేపీ మండలఅధ్యక్షులు చిమ్ముల నరేందర్‌రెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా బీజేపీ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ పాల్గొని మాట్లాడుతూ త్వరలో జరగబోయే సర్పంచ్, జెడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికల్లో భాజపా అత్యధిక స్థానాల్లో విజయం సాధిస్తుందని, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి అసలైన ప్రత్యామ్నాయ పార్టీ బీజేపీపార్టీ అని, కార్యకర్తలు గ్రామస్థాయిలో బిజెపి సభ్యత్వాలను పెంచి భాజపా బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు. సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకులు దొంతుల చంద్రమౌళి, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు కక్కర్ల గణేశ్, నాయకులు నర్సింలు, రాంబాబు, మల్లేశం, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# రెండవ విప్లవ పార్టీల విలీన సభను జయప్రదం చేయండి

**-సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ పిలుపు**

*నర్సంపేట, డిసెంబర్ 26, ప్రభాతవార్త*



డిసెంబర్ 28న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రెండు న్యూడెమోక్రసీ పార్టీల విలీన సభను విజయవంతం చేయాలని ప్రజలను, ప్రజాస్వామిక వాదులను సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం అందుకు సంబందించిన వాల్ పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. దేశంలో పరిపాలన సాగిస్తున్నటువంటి పాలకవర్గ ప్రభుత్వాలు ప్రజల సమస్యలను గాలికి వదిలి కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసం పనిచేస్తున్నాయని ప్రధానంగా గత పది సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వం సాగిస్తున్న దోపిడి విధానాలపై పోరాటాలు చేస్తున్న విప్లవ పార్టీలపై కక్షపెంచుకొని ప్రశ్నిస్తున్న గొంతులను నొక్కి వేయడం కోసం అనేక తప్పుడు కుట్రల కేసులను పాల్పడుతూ ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తూన్న స్థితి ఉందని అందుకు నిదర్శనమే మొన్న పార్లమెంట్‌లో కేంద్ర హోం మంత్రిగా ఉన్నటువంటి అమిత్‌షా భారత రాజ్యాంగంపై ప్రయాణం చేసి ఆ రాజ్యాంగాన్ని కాపాడుతానని ప్రజలకు కావాల్సిన హక్కులను కాల రాయకుండా ప్రజల మౌళిక దైనందిన సమస్యలను పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చి మొన్న పార్లమెంట్ సాక్షిగా అదే భారత రాజ్యాంగాన్ని రచించినటువంటి దళిత అనగారిన వర్గాల ప్రజలకు పీడితులకు దిక్సూచిగా ఉన్నటువంటి డా. బిఆర్. అంబేద్కర్‌ను అవమానపరిచే రీతిలో మాట్లాడడం భారత సమాజాన్ని అవమాన పర్చడమే అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి ఎలకంటి రాజేందర్, గట్టి కృష్ణ, జక్కుల తిరుపతి, పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు గట్టి కృష్ణ, జక్కుల తిరుపతి, పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

**నర్సంపేట, నల్లబెల్లి, చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## దేశంలో ప్రజా ఉద్యమాలకు వేగుచుక్క సిపిఐ

**-పంజాల రమేష్ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు**

*నర్సంపేట, డిసెంబర్ 26, ప్రభాతవార్త*




దేశంలో ప్రజా ఉద్యమాలకు వేగుచుక్క సిపిఐ పార్టీ అని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ అన్నారు. నర్సంపేట అంబేద్కర్ సెంటర్లో మాధన్నపేట రోడ్డులో శతజయంతి ఉత్సవాల సందర్భంగా జెండా ఆవిష్కరించారు. అనంతరం గడ్డం యాకయ్య అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ దేశంలో మొదటగా సంపూర్ణ స్వరాజ్యం కోసం నినాదించిన భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26 ఎంఎస్ రాయ్ దంపతులు మరికొద్ది మంది కలిసి కాన్పూర్ ఉత్తరప్రదేశ్‌లో నిర్మాణం చేశారన్నారు. పార్టీ ఏర్పడగానే బ్రిటీష్ ప్రభుత్వం నిషేదం విధించి నాయకులను జైలులో నిర్బంధించారు. జాతీయోద్యమంలో కాంగ్రెస్‌తో కలిసి భారత కమ్యూనిస్టు పార్టీ దేశ స్వాతంత్య్రం కోసం కృషి చేసిందన్నారు. పార్టీ దేశంలో అంటరానితనం వివక్షతను ఎదుర్కొంటూనే భూములు, పరిశ్రమలు జాతీయం చేయాలని సామాజిక ఆర్థిక రాజకీయ సమానత్వంతో కూడిన సోషలిజం లక్ష్యాలుగా ప్రకటించుకొన్నదన్నారు. కాంగ్రెసేతర ప్రభుత్వం సిపిఐ తొలి ముఖ్యమంత్రిగా కేరళలో నంబూద్రిపాద్ ప్రభుత్వం ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అక్కపెల్లి రమేష్, మునీశ్వర్, పాలక కవిత, అంతా యాకుబ్, చింతకింది కుమారస్వామి, ఇల్లందుల సాంబయ్య, కంబాల వెంకన్న, సోముల గడ్డం నాగరాజు, పిట్టల సతీష్, మమత, గుంటని ఉపేంద్ర, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వందించిన నర్సంపేట ఎమ్మెల్యే

*దుగ్గొండి, డిసెంబర్ 26, ప్రభాతవార్త*



మండలం లోని తిమ్మంపేట గ్రామానికి చెందిన సొదారపు రమ రామ్మూర్తి దంపతుల కుమారుడు అనిల్- రజిని వివాహానికి గిర్నిబావిలో గల కనిష్కఫంక్షన్‌హాల్‌లో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై నూతన వదూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి నాయకులు రొట్టె రమేష్, బొనగోని యాగయ్య, సొదారపు బాలయ్య, కొలిపాక భాస్కర్, రాజు తదితరులు పాల్గొన్నారు. దుగ్గొండి మండలం దేశాయిపల్లి గ్రామానికి చెందిన చల్ల కొమురమ్మ పైడయ్య యాదవ్ దంపతుల కూతురు శైజల నరేష్‌ల వివాహానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై నూతన వదూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో హింగోళి రాజేశ్వరరావు, రామారావు, వెంకటేశ్వర్లు, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మనుస్మృతి రాజ్యంగం తీసుకురావడమే బిజెపి రహస్య ఎజెండా

*నల్లబెల్లి, డిసెంబర్ 26, ప్రభాతవార్త*



మనుస్మృతి రాజ్యంగం తీసుకురావడానికి బిజెపి తన రహస్య ఎజెండాను అమలు చేస్తూ రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తుందని బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి అన్నారు. నల్లబెల్లి మండల కేంద్రంలో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ముందు బస్టాండ్ ఆవరణంలో మనుస్మృతి ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మళ్ళీ తిరిగి మధ్య యుగాల కాలం నాటి మనుస్మృతి రాజ్యాంగంలోని సామ్యవాద లౌకిక, ఫెడరల్ సూత్రాలను తొలగించే కుట్రలో భాగంగానే బిజెపి పాలన చేస్తుందన్నారు. అందులో భాగంగానే అమిత్‌షా రాజ్య సభ సాక్షిగా రాజ్యాంగం ద్వారా ఎన్నికై, రాజ్యాంగం రచించిన అంబేద్కర్ గురించి హేళనగా మాట్లాడటంతో బిజెపి రహస్య ఎజెండా యొక్క నిజస్వరూపం బట్టబయలైందన్నారు. మోడీ వెంటనే అమిత్‌షాను మంత్రి వర్గం నుంచి తొలగించి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీలకు జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు అమలు చేస్తున్నటుల్ల అగ్రవర్ణాలకు 10 ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అమలు చేస్తున్నట్లు హిందూ మతంలోని బీసీలకు కుల జన గణన బీసీ జనాబా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో తంగెళ్ల వేణు, కోల లింగయ్య, భూస కుమారస్వామి, బాషబోయిన సమ్మయ్య, పెద్దబోయిన రాజయ్య, కామగోని రమేష్, సాంగం, కడియాల క్రాంతి, గుండెబోయిన రాజయ్య, బిట్ల సారంగం, కామగాని రమేష్‌లు పాల్గొన్నారు.

## రబి పంటకు గోదావరి జలాలు

*ఖానాపురం, డిసెంబర్ 26, ప్రభాతవార్త*



పాఖాల సరస్సు రబి తైబందిలో భాగంగా పూర్తి సాగు నిర్వహించడంతో ఆయకట్టు పూర్తి సామార్థ్యానికి సరిపడా నీటి కోసం గురువారం గోదావరి జలాలను పాఖాల చెరువులోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగన్మోహన్‌రెడ్డి, ఎమెసి వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు గోదావరి జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రబి పంటకు పూర్తి ఆయకట్టు వరకు సాగు నీటిని అందించాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే మాధవరెడ్డి పాఖాల సరస్సుకు గోదావరి జలాలను విడుదల చేయించారన్నారు. రైతులందరు నీటిని పొదుపుగా వాడుకొని నీటి వృదాను అరికట్టాలని అన్నారు. ఐబి డీఈ రమేష్, ఏఈ రమేష్, మండల నాయకులు సాగర్‌రావు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవిద్య ఎంటర్ ప్రైజెస్ ఆగ్రో ఏజెన్సీస్ షాపులను ప్రారంభించిన ఎమ్మెల్యే

*నర్సంపేట, డిసెంబర్ 26, ప్రభాతవార్త*



నూతన శ్రీవిద్య ఎంటర్ ప్రైజెస్, ఆగ్రో ఏజెన్సీస్ షాపులను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గురువారం ప్రారంభించారు. పట్టణంలోని అంగడి రోడ్డు నందు నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీవిద్య ఎంటర్ ప్రైజెస్ షాపును నర్సంపేట, నెక్కొండ రోడ్డు పురుగు మందుల ఆగ్రో ఏజెన్సీస్ నూతన షాపులను రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా సాగిన పూర్ణాహుతి మహాన్నదాన ప్రసాద వితరణ

*నర్సంపేట, డిసెంబర్ 26, ప్రభాతవార్త*



పట్టణంలోని శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆధ్వర్యంలో 24వ మండల పూజా మహోత్సవం సందర్భంలో 42వ మహాఅన్నదాన ప్రసాద వితరణ పురస్కరించుకొని ఆలయ అర్చకులు దేవీశ్‌మిశ్రా బృందం పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం మహాన్నదాన ప్రసాద వితరణ చేయగా దాతలుగా డా. అంద్రు వనజ, డా.రాజేంద్రప్రసాద్, దేవిష్ అర్చకులు, సతీష్‌తివారి, శివంకిత్, అర్చకులు శింగిరికొండ రజినీ మాధవశంకర్‌గుప్తా దంపతుల కూతురు సహన జన్మదిన వేడుక, వెంకటి అరుణ తిరుపతిరెడ్డి, డా.మట్ట భరత్‌రెడ్డి, డా.పి.భారతిగోపాల్, కుందారపు జానకి, కీర్తిశేషులు సత్యనారాయణ కుమారుడు మణికుమార్ సింధు దంపతుల వివాహ సందర్భంగా దొరగాని లీల యాకయ్య వేములపల్లి జయశ్రీ సుబ్బారావు గీతాంజలి డిజి స్కూల్ శివానీ స్కూల్, విద్యాసంస్థ చైర్మన్ మాంటిసోరి విద్యా సంస్థల చైర్మన్ ఎర్ర ఊర్మిళ జగనోన్మన్‌రెడ్డి, చల్లా శ్రీనివాస్‌రెడ్డి, నర్సంపేట డివిజన్ రూస్‌మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి మహాన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

*నల్లబెల్లి, డిసెంబర్ 26, ప్రభాతవార్త*



మండలం లోని రుద్రగూడెం గ్రామానికి చెందిన వక్కల రమేష్- శివల తండ్రి వక్కల రామన్న అనారోగ్యంతో మరణించగా రామన్న దశ- దిన కర్మ కార్యక్రమానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్ యూఈఈయూ జెన్ కో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా మల్లయ్య

*గణపురం డిసెంబర్ 26 ప్రభాతవార్త*



మండలంలోని కాకతీయ థర్మల్ విద్యుత్తు కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న చిలివేరు మల్లయ్య టిఎస్ యూఈఈయూ జెన్ కో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా కె. కిరణ్ లను ఏన్నుకున్నాట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె ఈశ్వరరావు తెలిపారు. కె టి పి పి లో పనిచేస్తున్న ఈ ఇద్దరు ఉద్యోగులను వారి సేవలను గుర్తించి కె టి పి పి నుండి రాష్ట్ర కమిటీ లోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జెన్ కో ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తామన్నారు. కె టి పి పి ఉద్యోగులకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలు పంచుకుంటామన్నారు. కె టి పి పి తో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జెన్కో ఉద్యోగుల సమస్యల పట్ల నిరంతరం పోరాటం చేస్తామని వారి హక్కులు సాధించుకునే వరకు వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు. కె టి పి పి నుండి ఇద్దరికీ రాష్ట్ర కమిటీ లోకి తీసుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## సింగరేణి జిఎంకు ఐఎన్టీయూసీ వినతిపత్రం

*భూపాలపల్లి, డిసెంబర్ 26, ప్రభాతవార్త*



సింగరేణి ఉద్యోగులకు అండర్ గ్రౌండ్ అలవెన్స్ కోత విధించరాదని కోరుతూ గురువారం భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ కు ఐఎన్టీయూసీ బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ మధుకర్ రెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి డివిజన్లో అండర్ గ్రౌండ్ మైన్స్ లో పనిచేయుచున్న సింగరేణి ఉద్యోగులు, కంపెనీ అవసర నిమిత్తమై సర్ఫేస్ లో పనిచేస్తే వారి యొక్క అండర్ గ్రౌండ్ అలవెన్స్ ను ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా కట్ చేస్తున్నారని అన్నారు. దీనిని సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ తీవ్రంగా ఖండిస్తున్నదని, అండర్ గ్రౌండ్ లో పనిచేస్తున్న కార్మికులకు కంపెనీ అవసర నిమిత్తమై సర్ఫేస్ లో పనిచేస్తే యధావిధిగా అండర్ గ్రౌండ్ అలవెన్స్ ను కట్టించి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ రఘుపతి రెడ్డి, జనరల్ సెక్రెటరీ రాజేందర్ బ్రాంచ్ సెక్రటరీ బొడ్డు అశోక్ చర్చలు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

*భూపాలపల్లి క్రైమ్, డిసెంబర్ 26, ప్రభాతవార్త :*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని మంజూర్నగర్లో గురువారం రాత్రి రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటన గురువారం రాత్రి 7:40 గంటలకు చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చెల్పూరులోని జెన్కో క్యాంటీను కూరగాయలు రవాణా చేసే హోమ్ని వాహనం చెల్పూరు వైపునకు వెళ్తుంది. ఇదే సమయంలో భూపాలపల్లి మునిసిపాలిటీ పరిధిలోని భాస్కర్గడ్డకు చెందిన చింతల రాంబాబు అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంపై పని నిమిత్తం చెల్పూరు వైపునకు వెళ్తున్నాడు. ఈ క్రమంలో అట్టి హోమ్ని వాహనం అదుపుతప్పి ముందుగా వెళ్తున్న ద్విచక్రవాహనాన్ని. ఢీకొంది. దీంతో హోమ్ని వాహనం కిందపడిపోయింది. డ్రైవర్కు స్వల్పగాయాలయ్యాయి. అలాగే, ద్విచక్ర వాహనదారుడు లాంబాబు కిందపడిపోగా కాలుకి గాయమైంది. గమనించిన స్థానికులు 108కు సమాచారమిచ్చి క్షతగాత్రున్ని చికిత్స నిమిత్తం 100 పడకల ఆసుపత్రికి తరలించారు. కాగా, విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి... ప్రమాద పరిస్థితిని సమీక్షించారు.

## రోడ్డు ప్రమాదం..

### మృతి చెందిన మాజీ ఎంపీటీసీ

*భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 26, ప్రభాతవార్త:*



ఈ నెల 20వ తేదీన రోడ్డు ప్రమాదానికి గురైన గోర్లవీడు మాజీ ఎంపిటిసి ఆర్ఎంపీ తాళ్ల మార్కండేయ చికిత్స పొందుతు గురువారం రాత్రి మృతి చెందాడు. ఈ మేరకు కుటుంబ సభ్యుల ద్వారా తెలిసింది. భూపాలపల్లి మండలంలోని గొర్లవీడు గ్రామానికి చెందిన తాళ్ల మార్కండేయ రామచం ద్రపురం నుంచి మండల కేంద్రానికి వెళ్తుండగా కోసూరుపల్లిలో నైన్పాకకు చెందిన మరో వ్యక్తి ద్విచక్ర వాహనం ఢీకొంది. దీంతో మార్కండేయ కిందపడిపోగా తలకు తీవ్ర గాయమైంది. అప్పటి నుంచి హన్మకొండకు తరలించి చికిత్స అందిస్తుండగా పరిస్థితి విషమించి మృతి చెందాడు. అతని మృతితో కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయి. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నట్లు తెలిసింది.

## శ్రీముతాలమ్మ అమ్మవారి జాతర కమిటీలు ఎంపిక

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న గ్రామదేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారి 23వ జాతర 03.02.2025 నుంచి 11.02.2025 వరకు 9 రోజుల పాటు నిర్వహించేందుకు ఆలయ కమిటీ, గ్రామస్తులు అన్ని ఏర్పాట్లను చేస్తున్నారు. ఈ సందర్భంగా గురువారం ఆలయ ప్రాంగణంలో ఆలయ అధ్యక్షుడు చుక్క గణేష్రెడ్డి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించి జాతర విజయవంతం చేయుటకు తాత్కాలిక ఉత్సవ కమిటీలను ఎంపిక చేశారు. వివిధ కమిటీలకు చెందిన అధ్యక్షులు, సభ్యులు తమకు ప్పగించిన పనులను బాధ్యతాయుతంగా నిర్వహించి అమ్మవారి జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా జాతరను విజయవంతం చేయుటకు కృషి చేస్తారు. ఆహ్వాన కమిటీ అధ్యక్షుడిగా కెల్లా వేణుబాబు, ఉత్సవ కమిటీ దల్లి అప్పలరెడ్డి, ప్రచార కమిటీ బైరెడ్డి సతీష్, ఫుడ్ కమిటీ కరుకు నర్సింహారావు, కల్చరల్ కమిటీ కొత్తూరి సీతారామారావు, డప్పు వాయిద్యాల కమిటీ కర్రి రవీంద్రకుమార్, యూత్ కమిటీ నక్కా దుర్గారావు, శాంతి కమిటీ తాళ్ళపూడి నాగేశ్వరరావు, బాణాసంచా కమిటీ కెల్లా ఫణికుమార్, మహిళా కమిటీ కొత్తూరి శాంతాదేవి, పూజారుల కమిటీ గోరా సన్యాసిరెడ్డి, అమ్మవారి గరగల కమిటీ అధ్యక్షుడిగా కండ్రపు త్రినాధరెడ్డిలతో పాటు కమిటీలోని సభ్యులను ఎన్నుకున్నారు. ఎన్నికైన అధ్యక్షులు, సభ్యులు, అమ్మవారి జాతరలో భక్తులకు వివిధ రూపాల్లో సేవలను అందించేందుకు తమ వంతు కృషి చేస్తారని, జాతర విజయవంతానికి అహర్నిశలు కృషి చేస్తారని ఈ సందర్భంగా చైర్మన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు, భక్తులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటికి టీటీడీ దైనందిన అందించిన ధర్మాచార్య

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామానికి చెందిన తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ధర్మాచార్య ప్రముఖ కళాకారుడు పిలకా నాగేందర్రెడ్డి మంత్రి దమ్మపేట పర్యటనలో నాచారం గ్రామంలో మర్యాదపూర్వకంగా గురువారం కలిసారు. ఈ సందర్భంగా టీటీడీ 2025 క్యాలెండర్, దైనందినిని మంత్రికి అందజేశారు. దుమ్ముగూడెం మండలంలోని కొత్త నారాయణరావుపేట గ్రామంలో నూతనంగా చేపడుతున్న శ్రీసమ్మక్క సారలమ్మ, కాళికాదేవి ఆలయంల నిర్మాణానికి ఆలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని, ఆలయ వన దేవత పూజారి కొర్సం సోమయ్యతో కలిసి ఒక వినతిపత్రాన్ని మంత్రికి సమర్పించారు. అలాగే సమ్మక్క, సారలమ్మ దేవాలయంలో జరిగే జాతరకు సంబంధించిన కరపత్రాలను మంత్రి పొంగులేటికి అందించారు. దీనికి మంత్రి స్పందిస్తూ అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని వారికి హామీ ఇచ్చారు.







## టీఎస్‌యూటీఎఫ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన కమిటీ ఎన్నిక

*భూపాలపల్లి, డిసెంబర్ 26, ప్రభాతవార్త*





భూపాలపల్లి హై స్కూల్లో జరిగిన టీఎస్‌యూటీఎఫ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా శాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా నక్క తిరుపతి, ప్రధాన కార్యదర్శి గా కొత్త కుమారస్వామి, ఉపాధ్యక్షులు గా తోట రమ మరియు మార్త రాజేందర్, కోశాధికారిగా తిరుపతయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నక్క తిరుపతి మాట్లాడుతూ పీఆర్సీ ని వెంటనే అమలు చేయాలని, పెండింగ్ డీఏలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రధాన కార్యదర్శి కొత్త కుమారస్వామి మాట్లాడుతూ 317 జీవో బాధితులకు న్యాయం చేయాలని, సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని లేనిచో మినిమం టైం స్కేల్ ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎన్నికల అధికారి గా మల్లారెడ్డి గారు మరియు రాష్ట్ర బాధ్యులు గొప్ప సమ్మారావు గారు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి మహా మండల పడి పూజ

### పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర పద్మ సత్యనారాయణ రావు దంపతులు

*భూపాలపల్లి ,డిసెంబర్ 26, ప్రభాతవార్త*



భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని క్రిష్ణ కాలనీలో గల అయ్యప్ప స్వామీ దేవాలయంలో గౌరవ భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర పద్మ సత్యనారాయణ రావు దంపతులు అయ్యప్ప స్వామి భక్తుల మహా మండల పడి పూజ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని భక్తులు నిర్వహించిన పూజా కార్యక్రమాలను అధిష్టించి స్వామి వారికి పూజలు నిర్వహించారు. భక్తుల ఆధ్యాత్మిక ఆరాధనను అభినందిస్తూ, భక్తి ప్రధానమైన ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి విలువైన మార్గదర్శకంగా నిలుస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అయ్యప్ప స్వామి మాలధారణ దివ్యత్వాన్ని ప్రశంసిస్తూ, భక్తుల సంకల్పం, ఆధ్యాత్మిక ఆరాధన సమాజంలో శాంతి, ఐక్యతను కలిగిస్తుందని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా ఈ ఆలయ అభివృద్ధి కి తన సహాయ సహకారాలు ఉంటాయని చెప్పారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు, అయ్యప్ప భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే భక్తులకు శుభాకాంక్షలు చెప్పారు.

## కోట గుళ్ళ లో భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ పూజలు

*గణపురం డిసెంబర్ 26 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో గురువారం భూపాలపల్లి సర్కిల్ ఇన్ స్పెక్టర్ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ గణపేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించారు. మొదట గణపతి నందీశ్వరునికి అనంతరం భవాని మాతకు స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు సీఐ నరేష్ కుమార్ గౌడ్ ను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

**- మాజీ ఎమ్మెల్యే**

**బానోత్ శంకర్‌నాయక్**

*మహబూబాబాద్ టౌన్,డిసెంబర్26,ప్రభాతవార్త:*

సమగ్ర శిక్షా ఉద్యోగులు గత 21రోజులకు రెగ్యులర్ చేయాలని కోరుతూ నిరవదిక సమ్మె చేపట్టారని వెంటనే వారిని రెగ్యులర్ చేయాలని మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ డిమాండ్ చేశారు. గురువారం ఉద్యోగుల జెఎసి జిల్లా అధ్యక్షుడు మహంకాలి వీరన్న ఆధ్వర్యంలో జరుగున్న సమ్మె శిభిరాన్ని సందర్శించి సమ్మెలో కూర్చొని వారికి మద్ధతు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో మేము వివిధ



కారణాల రిత్యా రెగ్యులర్ చేయలేకపోయామని ఇప్పుడున్నకాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గత ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు వారిని తక్షణమే రెగ్యులర్ చేసి వారి కుటుంబాల్లో వెలుగులు నింపాలన్నారు. విద్యావంతులు రోడ్డుపై సమ్మె చేస్తుంటే విద్యావ్యవస్థ కుంటుపడే పరిస్థితి ఉందని పదొవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో 19వేలకు పైగా ఉన్న సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్‌లను నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు ఖాదర్, నవీన్, 16కేజీబివిల సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం

## ఘనంగా వేం నరేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

*మహబూబాబాద్,డిసెంబర్26,ప్రభాతవార్త:*



ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం స్థానిక కోర్టు సెంటర్‌లో ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటులో తనవంతు పాత్ర పోషించారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి నీడగా ఉంటూ ప్రభుత్వంలో గౌరవ సలహాదారునిగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న వేం నరేందర్‌రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి భాణా సంచా కాల్చి ఒకరికొకరు స్వీట్లు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ఇస్లావత్ సుధాకర్, పట్టణ అధ్యక్షుడు గణపురం అంజయ్య, నీరుటి లక్ష్మినారాయణ, జూలకంటి సీతరాంరెడ్డి, జిల్లా జాయింట్ సెక్రటరీ సూరనేని రాము, పట్టణ ఉపాధ్యక్షులు దేవ్‌సింగ్, వార్డు కౌన్సిలర్‌లు, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## డి.ఎఫ్ లక్ష్మి-54 విత్తన రకంతో అధిక లాభాలు

**-ఒకరానికి 40క్వింటాళ్లపైబడి దిగుబడి**

**-నమ్మకానికి మరో పేరు డి.ఎఫ్ లక్ష్మి-54 విత్తన రకం**

**-శ్రీ లక్ష్మిగణేష్ ప్రొప్రైటర్ జ్ఞానేశ్వర్**

*మహబూబాబాద్,డిసెంబర్26,ప్రభాతవార్త:*




ద్యూ ఫ్లోరా అగ్రిసీడ్స్ కంపెనీ వారి డి.ఎఫ్ లక్ష్మి-54 విత్తన రకంతో అధిక లాభాలు సాదించవచ్చని శ్రీ లక్ష్మిగణేష్ ప్రొప్రైటర్ చిందిరాల జ్ఞానేశ్వర్ అన్నారు. గురువారం గొల్లచర్ల లచ్చతండా రైతులతో కలసి మిరప తోటను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ద్యూఫ్లోరా కంపెని వారు మంచి విత్తనం ఇవ్వడంతో మిర్చి పంటలో అధిక దిగుబడి రావడంతో రైతులు లాభాల బాట పడుతున్నారన్నారు. అంతేగాక ఈ రకం చెట్టు గుబురుగా పెరిగి ఎలాంటి నల్లి పురుగు గాని, పూత రాలడం గాని, రోగనిరోదక శక్తి అధికంగా ఉంటుందని తెలిపారు. కాపు గుబురుగా, కాప పోడవుగా, బరువు అధికంగా ఉంటుందని ఎకరానికి సుమారుగా 40క్వింటాళ్లకు పైగా కాపు వస్తుందని రైతులు ధీమా వ్యక్తం చేశారు. ఈ రకం విత్తనానికి కుల్లిపోయే ప్రమాదం కూడా లేదని, ఆకులు ఎరువు రాకుండా వైరస్‌ను తట్టుకునే శక్తి చెట్టుకు ఉంటుందన్నారు. నమ్మకానికి మరో పేరు డి.ఎఫ్ లక్ష్మి-54అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు మంగిలాల్, వెంకన్న, చంద్రు, శ్రీరామ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం బస్తాలు మిల్లులకు తరలించాలి

**-మంత్రి తుమ్మలను కోరిన బయ్యారం సొసైటి చైర్మన్**

*బయ్యారం,డిసెంబర్26,ప్రభాతవార్త:*

గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు రైతులు తమ ధాన్యం తడుస్తుందని ఆందోళన వ్యక్తం చేయడంతో గురువారం బయ్యారం సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు ఫోన్ చేసి విషయాన్ని తెలిపారు. స్పందించిన మంత్రి తుమ్మల కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉన్న ధాన్యపు బస్తాలను వెంటనే మిల్లులకు తరలించేలా చూడాలని కలెక్టర్‌కు చెప్పినట్లు ఆయన తెలిపారు. వెంటనే స్పందించిన రాష్ట్ర మంత్రి తుమ్మలకు, సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



## డిటెన్షన్ విధానాన్ని విరమించుకోవాలి

**-ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు వి.పి సాను**

*కురవి,డిసెంబర్26,ప్రభాతవార్త:*




5,8 తరగతుల్లో డిటెన్షన్ విధానాన్ని అమలు చేయాలనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వల్ల డ్రాపౌట్స్ పెరుగుతాయని దీని వల్ల పేద పిల్లలు, ప్రభుత్వ పాఠశాలలే నష్టపోతాయని వెంటనే ఆ విధానాన్ని విరమించుకోవాలని ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు వి.పి సాను డిమాండ్ చేశారు. గురువారం మండలకేంద్రంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి దామెర కిరణ్ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 63సంవత్సరాల తర్వాత 2009లో విద్యా హక్కుచట్టం తెచ్చారని అందులో 8వ తరగతి వరకు ఫెయిల్ చేయరాదనే నిబందన సెక్షన్ 16లో ఉందని డిటెన్షన్ కోసం విద్యాహక్కు చట్టాన్ని కూడా మార్పు చేసి ప్రైవేట్, కార్పోరేట్ వర్గాలకు చదువు అమ్ముకునేలా చేసి పేదలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ విద్యను దెబ్బతీయాలని చేస్తూన్నారన్నారు. ఇప్పటికీ దేశంలో ఉన్నత విద్యలో ప్రవేశించే వారు కేవలం 23శాతంలో ఎస్సిల్లో 11.6శాతం, ఎస్టీల్లో 7.3శాతం మాత్రమే ఉన్నారని దేశ అక్షరాస్యత 74.4శాతం ఉందని ఈ నిర్ణయం వల్ల మరింత డ్రాపౌట్స్ పెరుగుతాయని అన్నారు. దేశంలో మేధావులు, విద్యావేత్తలు, విద్యార్థి సంఘాలు ఈ అంశంపై సూచనలు చేశారని వాటిని పరిగణలోకి తీసుకొని నాన్ డిటెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టి.నాగరాజు, పట్ల మధు, సూర్యప్రకాశ్, గంధసిరి జ్యోతిబసు, సింహాద్రి, రాకేష్, మురళి, మౌలానా, మహేష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## కురవి ఆలయ హుండి లెక్కింపు

*కురవి,డిసెంబర్26,ప్రభాతవార్త:*



భద్రకాళి సమేత వీరభద్రస్వామి, భద్రకాళి అమ్మవారి ఆలయ హుండిని గురువారం లెక్కించినట్లు ఆలయ ఈవో సత్యనారాయణ తెలిపారు. గత ఆగస్టు 16 నుండి డిసెంబర్ 25వరకు స్వామివారికి రూ.28,325,77/-, అమ్మవారి హుండిలో రూ.10,71,452/- ఆదాయం రాగా మొత్తం 39,04,029/- ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులుగా కె.వేణుగోపాల్, ఆలయ కార్యనిర్వహణ అధికారి, ఆలయ చైర్మన్ రవీందర్‌రెడ్డిలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు శ్రీనివాస్, చిన్నం గణేష్, వెంపటి శ్రీను, సక్కునాయక్, ఉప్పలయ్య, జనార్ధన్‌రెడ్డి, సంజీవరెడ్డి, బిక్షపతి, సోమ్లనాయక్ సిబ్బంది రవి, జగన్, జితేందర్, నవీన్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెంలో జరిగే సదస్సును జయప్రదం చేయాలి

*మహబూబాబాద్ అగ్రికల్చర్,డిసెంబర్26,ప్రభాతవార్త:*




సిపిఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సరికొత్త రివిజనిజంకు వ్యతిరేకంగా ఈ నెల 28న కొత్తగూడెంలో జరిగే సదస్సుకు పార్టీ కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.కె మదర్ పిలుపునిచ్చారు. గురువారం పార్టీ జిల్లా కార్యాలయంలో సంబందిత పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో రివిజనిజానికి వ్యతిరేకంగా సిపిఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసి అనేక సంవత్సరాలుగా అంతర్గతంగా పోరాడుతూ వస్తుందన్నారు. ఇదే క్రమంలో విప్లవకారులు నటిస్తూ లోపల రివిజనిస్టు భావాలను ప్రదర్శిస్తున్నారన్నారు. ఇలాంటి రివిజనిస్టు విప్లవకారులను ప్రజలు తిరస్కరిస్తూ వారి కుటిల రాజకీయాలను ప్రజలు ఎండగట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎస్.కె బాబన్న, ఉపేందర్, భాస్కర్‌రెడ్డి, పివైఎల్ నాయకులు సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## కురవిలో వేం నరేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

*కురవి,డిసెంబర్26,ప్రభాతవార్త:*



రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారు, మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం మండలకేంద్రంలో కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రంగౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నారాయణ రాజేంద్రకుమార్, దడిగల శరత్, ఆలయ చైర్మన్ రవీందర్‌రెడ్డి, బాలగాని శ్రీనివాస్, చిన్నం గణేష్, వీరభద్రం, ఆనందం, నాగరాజు, లచ్చయ్య, రజినికాంత్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు పార్టీ స్థాపించి నేటికీ వంద సంవత్సరాలు

బూర్గంపాడు ప్రభాతవార్త

కమ్యూనిస్టు పార్టీ స్థాపించి నేటికీ వంద సంవత్సరాలు అవుతుందని మండల కార్యదర్శి ముప్వా వెంకటేష్ రావు అన్నారు. ఈ సందర్భంగా మండలంలో అన్ని శాఖల్లో అరుణ పతాకం ఎగరవేయడం జరిగింది . ఈ సందర్భంగా మండల కార్యదర్శి ముప్వా వెంకటేష్ రావు మాట్లాడుతూ. ఈ వంద సంవత్సరాల వ్యవధిలో కమ్యూనిస్టు పార్టీ ఎన్నో పోరాటాలు చేసి ఎన్నో విజయాలు సాధించింది కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా ( దిశి ) పార్టీ 1925 చివరలో కాన్పూర్ , ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో స్థాపించబడింది నాటి స్వతంత్ర ఉద్యమం నుంచి నేటి తెలంగాణ ఉద్యమం వరకు బ్రిటిష్ వాడితో భారతదేశానికి పూర్తి స్వాతంత్రం కోసం పోరాడిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ . నాటి నైజాం నవాబులకు రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడి తెలంగాణ విముక్తి కోసం భారత దేశ విముక్తి కోసం విరోచితంగా పోరాడిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ ఎన్ని శిరస్సులు నేలరాలిన భారత కమ్యూనిస్టు పార్టీకి కార్యకర్తలే కంచుకోటలు నాయకులే ప్రజాదరణ కమ్యూనిస్టు పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా పదవులు ఉన్నా లేకున్నా అనునిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యల మీద పోరాటం చేస్తూ కడుపేదవాడికి అండగా కార్మిక , కర్ష క విద్యార్థి , యువజన , మహిళా , ఉద్యోగ , ఉపాధ్యాయ , రచయితలు , కళలు , కళా రంగం శాస్త్ర సాంకేతిక రంగాలు ఏర్పాటుచేసి దేశ అభివృద్ధిలో దేశ ప్రజల సంక్షేమంలో సిపిఐ పాత్ర మరువలేనిది ఈరోజు ప్రజలు అందరూ దేశంలో భరోసాగా జీవిస్తున్నారు అంటే కమ్యూనిస్టులు అందించిన ప్రజా చైతన్యం అని చెప్పక తప్పదు100 ఏళ్లుగా ఎర్రజెండాను మోస్తున్న వీరులకు వారి కుటుంబ సభ్యులకు వీరమరణం పొందిన అమరులకు కష్టాలు కన్నీళ్లు ఎన్నో త్యాగాలతో పార్టీ నీ కాపాడుతున్న ప్రతి కమ్యూనిస్టు ముద్దు బిడ్డలకు సెల్యూట్ ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు పేరాల శ్రీనివాసరావుఅలవాల సీతారామరెడ్డి మండల సహాయ కార్యదర్శి పాండవుల బిక్షం సిద్ధార్థ సుబ్బారెడ్డి మండల సీనియర్ నాయకులు లోకి రెడ్డి శంకర్ రెడ్డి సబ్కానాగేశ్వరావు బర్ల వెంకటేశ్వర్లు మండల మహిళా నాయకురాలు పెరుమాల పిచ్చమ్మ అఖిల భారత యువజన సమైక్య జిల్లా నాయకులు జహీర్ సిపిఐ మండల నాయకులు మేకల రాంబాబు బలరాం వెంకటేశ్వర్లు రాజు నగర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు



# క్రిస్మస్ సందర్భంగా వలస కూలీలకు వస్త్రాలు పంపిణీ

రఘునాథపాలెం డిసెంబర్ 26 ప్రభాత వార్త

రఘునాధపాలెం మండలం మంచుకొండ క్రీస్తు కృప ప్రార్థన మందిరము ఆధ్వర్యంలో కోటపాడు గ్రామంలో క్రీస్తు కృప ప్రార్థన మందిర వ్యవస్థాపకులు ఖమ్మం జిల్లా మహాసేన పాస్టర్స్ ఫెలోషిప్ జిల్లా అధ్యక్షులు మంద సంజీవరావు చేతుల మీదుగా మహారాష్ట్ర నుంచి వచ్చిన వలస కూలీలకు క్రీస్తు పుట్టిన జన్మదిన సందర్భంగా నిరుపేదలైన వారిని గుర్తించివృద్ధులకు ,యవనస్తులకు , యవనస్తురాలకు వస్త్రాలు సుమారు 100 మందికి పంపిణీ చేయడం జరిగినది . ఈ సందర్భంగా క్రీస్తు కృప ప్రార్థన మందిరం వ్యవస్థాపకరాలు నిరీక్షణ అమ్మ మాట్లాడుతూ నశించిపోయే ఆత్మలను వెతికి రక్షించుట కొరకు మనిషి కుమారుడు ఈ లోకానికి వచ్చి మనందరి నిమిత్తము ప్రాణం పెట్టి తిరిగి లేసి మరలా వస్తానని చెప్పిన యేసయ్యను ఆయన జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచడం జరిగినది . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి బాతులు సుధాకర్ , మాజీ సర్పంచి చల్ల పుల్లయ్య , బలంతు లాలయ , రామారావు , అన్న పోగు నరేష్ , మంద అరవింద్ , రేణుక , కరుణమ్మ తదితరులు పాల్గొన్నారు



# రెస్టారెంట్ ను ప్రారంభించిన ఆర్జేసి కృష్ణ

ఖమ్మం డిసెంబర్ 26, ప్రభాత వార్త:

ఖమ్మం కమాన్ బజార్ లో నూతనం గా ఏర్పాటు చేసిన శ్రీనివాస రెస్టారెంట్ ను బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ గురువారం ప్రారంబించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ రెస్టారెంట్ భవిష్యత్ లో ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా ముక్తార్, సత్యనారాయణ, మురళి, బద్రీనాథ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# మావోయిస్టు ఇలాఖాలో సిఆర్పిఎఫ్ 212 అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

### అమిత్ షా పిలుపుతో ఆదివాసీలకు దగ్గరైన సిఆర్పిఎఫ్ 212 బెటాలియన్

**మావోయిస్టుల అణచివేతే కాదు ఆదివాసీల ఆరోగ్యమూ ముఖ్యమే**

భద్రాచలం, ప్రభాతవార్త

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇచ్చిన పిలుపుతో సిఆర్పిఎఫ్ 212 బెటాలియన్, కోబ్రా భద్రతా బలగాలు ఆదివాసీల అభివృద్ధి, ఆరోగ్య పరిస్థితులపై ప్రత్యేక దృష్టి పెట్టారు. మావోయిస్టు ఇలాకాగా చెప్పబడే కిష్టారం, గొల్లపల్లి ప్రాంతంలో పొటక్ పల్లి, డబ్బుమార్క సిఆర్పిఎఫ్ 212( ఎఫ్ఓబి) క్యాంపుల ద్వారా కమాండెంట్ దీపక్ కుమార్ శ్రీవాత్సవ్ అద్వర్యంలో గిరిజనుల ఆరోగ్య, విద్య, వైద్య, పరిస్థితులను మెరుగు పర్చడమే కాకుండా మావోయిస్టులను అణచివేతలోనూ ముందున్నారని మెచ్చుకుని కితాబిచ్చారు కేంద్ర హోంమంత్రి అమిత్ షా. తెలంగాణ రాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన చత్తీస్గడ్ రాష్ట్రం సుక్మా జిల్లాలో అత్యంత మావోయిస్టు ప్రాబల్య ప్రాంతమైన డబ్బుమార్క, పొటక్పల్లి, ఆమ్మెపెండ, తెల్మడుగు, వెర్మమోడ్, వీరాపూర్ తదితర గ్రామాల ఆదివాసీలకు ఆరోగ్య పరిస్థితులను పరీక్షించేందుకు సిఆర్పిఎఫ్ 212 బెటాలియన్ అధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ముఖ్యంగా ఆదివాసీ గ్రామాల్లో జబ్బు బారిన పడి ఆకస్మాత్తుగా మృత్యువాత పడుతుండడంతో వారి మరణాలు తగ్గించేందుకు సిఆర్పిఎఫ్ ప్రత్యేక చొరవ చూపి అట్టి ఆదివాసి ప్రజలకు బ్లడ్ నమూనలను సేకరించి కావాల్సిన వైద్యం అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న ఆదివాసి గిరిజనులకు బ్లడ్ షుగర్, టోటల్ కొలస్ట్రాల్, హెచ్ డి ఐ, ఎల్డీఎల్, ఎస్జివోటీ, ఎస్జిపిటీ, యూరిక్ యాసిడ్ హిమోగ్లోబిన్, న్యూట్రోఫిల్స్ లింకోసైటిస్, ప్లేట్లెట్ కౌంట్ వంటి తదితర టెస్టులకు గాను ఆదివాసీలనుండి రక్త నమూనాలను సేకరించి వారి ఆరోగ్య స్థితి గతులను కనుగొని ఉచితంగా మందులు పంపిణీ చేశారు.



ఫ్యాషన్ ....
రాయల్ ....
డిగ్నిటీ .....
స్టేటస్ .......
అనుకొంటూ
"మత్తు "తో
"చిత్తు "అవుతూ ...
"జీవితం "...
"ఛిద్రం "చేసుకుంటూ ...
జల్సా ...
మజా ...
కిక్ .....
లక్ ....
ఆంటూ
వళ్ళు ఖిగుల్ల "...
శక్తి "గుల్ల "....
ఆరోగ్య "గుల్ల "...
పర్సు "గుల్ల "...
ప్రాణం పోతుందని తెలిసీ ....
వ్యసన బానిసలై ...
బంగరు భవిష్యత్తు ఫణంపెట్టి ....
నిత్య మత్తులో జోగుతూ .....
"తల్లిదండ్రుల ఆశలు "
"తల్లక్రిందులు "చేస్తూ
"గుండెలు "పగిలేలా చేస్తూ ..
"మత్తు చిందులేస్తూ "...
స్నేహితుల "వంక "చెపుతూ
బుద్ది "మార్చుకోక "...
మానవ "జన్మ "వద్దనుకునే
బుద్ధిహీనులుగా "యువత..
మారకుంటే త్వరలో మీ మొబైల్ ...
"అవుట్ అఫ్ కవరేజీ "
"నాట్ రీచబుల్ "..
"నెట్ వర్క్ పరిధి "లో లేదు ..
"స్విచ్ ఆఫ్ "అని వస్తుంది ...
యువతా "మేల్కో "...
"మానుకో "...
"మారు "
"బ్రతుకు "......
తల్లిదండ్రులను "సంతోష పెట్టు
"... జన్మనిచ్చినందు
"గర్వించు
".... నీ ప్రాణాలు "కాపాడుకో
".... మత్తు వీడరా
"యువతరమా "...
సోదరా "భవిత నిలపరా "



రచన :సురేష్ బాబు ,తోటమల్ల
(PHYSICAL SCIENCE),

# ఇందిరమ్మ ఇళ్ల కై సర్వే

ఖమ్మం డిసెంబర్ 26, ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు అధికారులు సర్వే చేపట్టారు. ప్రజాపాలన సమాచార ఆధారంగా ఆధార్ కార్డు తో ఇంటింటికి సర్వే చేపట్టి ఆన్లైన్లో సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందిస్తున్నామని పంచాయతీ సెక్రెటరీ తెలిపారు.

# మనుస్మృతి ప్రతులు దగ్ధం

*కేసముద్రం, డిసెంబర్ 26, ప్రభాతవార్త*

కేసముద్రంలో గురువారం కెవిపిఎస్ మండలశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మనుస్మృతి ప్రతులను దగ్ధం చేసారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ మండల కన్వీనర్ సోమవారం ఎల్లయ్య మాట్లాడుతూ 1927 డిసెంబర్ 25న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మనుస్మృతి గ్రంథాన్ని దగ్ధం చేసిన రోజును పురస్కరించుకొని కేసముద్రంలో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కుల, స్త్రీ వివక్ష, అంటరానితనం కొనసాగడానికి మనుస్మృతి కారణమని ఆనాడు ఆ గ్రంథాన్ని అంబేద్కర్ దగ్ధం చేసారని అన్నారు. భారత రాజ్యాంగ పరిరక్షణకు అంబేద్కర్‌వాదులు, సామాజిక శక్తులు కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో గుగులోతు కేశ్యా, గుతుప, సమ్మయ్య పాల్గొన్నారు.



## కాంగ్రెస్ కుటుంబంలో చిచ్చు పెడితే ఊరుకోం

*ఆలేరు డిసెంబర్ 26 ప్రభాతవార్త*

కాంగ్రెస్ కుటుంబంలో చిచ్చు పెడితే ఊరుకోమని ఆలేరు నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంగ కిరణ్ కుమార్ అన్నారు గురువారం ఆలేరు పట్టణ కేంద్రంలో ఇందిరా కాంగ్రెస్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల మోట కొండూరు మండలంలో యూత్ కాంగ్రెస్ నాయకుల సన్మాన సభలో స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య ఫోటో లేకుండా సభలో ఫ్లెక్సీ పెట్టి కుటుంబం లాంటి కాంగ్రెస్ పార్టీలో కొందరు స్వార్థ రాజకీయాల కోసం పార్టీ పేరును బదనాం చేస్తున్నారని పార్టీలో ఉంటూ పార్టీకి నష్టం చేస్తే వారిని సహించేది లేదని అన్నారు ప్రోటోకాల్ పాటించని వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని అన్నారు బీసీ బిడ్డ బడుగు బలహీన వర్గాల నేత ఆలేరు అభివృద్ధి ప్రదాత బీర్ల ఐలయ్య కాంగ్రెస్ ప్రభుత్వం సముచిత స్థానం కల్పించి మొట్టమొదటిసారి భారీ మెజారిటీతో గెలిచాడు అసెంబ్లీలో అడుగుపెట్టగానే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ విప్పుగా నియమించింది అని అన్నారు ఇలాంటిది



కొందరు నాయకులు ఓర్వలేకనే పార్టీలో ఉంటూ పార్టీకి నష్టం కలిగిస్తూ ఇలా పనికిమాలిన చర్యలు చేపడుతున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో ఆలేరు మండల అధ్యక్షులు మహేష్, ఉపాధ్యక్షులు అందుకే అఖిల్, ప్రధాన కార్యదర్శి బుగ్గ మహేష్, మోటకొండూరు ఉపాధ్యక్షులు జూకంటి మధు, ఉమేష్, రాహుల్, సత్తిష్, నర్సింగ్ రావు, కిరణ్, కర్రే అజయ్, రమేష్, యశ్వంత్ తదితరుల పాల్గొన్నారు.

# ఘనంగా సిపిఐ పార్టీ వందేళ్ల ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

*మోటకొండూర్ ప్రభాతవార్త డిసెంబర్ 26*



మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు మండల కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమానికి సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ సిపిఐ పార్టీ 1925 డిసెంబర్ 26 స్థాపించి నేటికి వందేళ్ల అయిందని అన్నారు భారత స్వతంత్ర ఉద్యమంలో దేశ ప్రజల సామాజిక రాజకీయ ఆర్థిక హక్కుల కోసం సుదీర్ఘంగా పోరాటాలు నడిపిన సిపిఐ ఆనాటి బ్రిటిష్ సామ్యవాదానికి వ్యతిరేకంగా వారి లక్ష్యాలను వలసవాదులుగా పారదోలాల అనుకున్న భారతదేశంలోని వర్గ పీడిత నిర్మాణానికి కార్మిక వర్గాన్ని నిర్మాణచడానికి సంస్థానం విలీనంలో ప్రధాన పాత్ర సిపిఐ ఆనాటి నైజాం వ్యతిరేక వేటిచాకిరివిముక్తి పై దోపిడి లక్షలాది ఎకరాలను భూములను కేంద్రీకరించి ప్రజలకు ఇప్పిచ్చినట్లు తెలిపారు అనంతరం సిపిఐ సీనియర్ నాయకులను దండ వేసి శాలువతో సత్కరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గాదగాని మాణిక్యం, అన్నబోయిన వెంకటేష్,మూసుకు పెంటారెడ్డి, ఆలేటి బాలరాజు, కార్యవర్గ సభ్యులు బీరకాయల మల్లేష్, మంచాల రాధమ్మ, పశువుల నరసింహ, పల్లె వెంకన్న, ఏనుగు వెంకట్ రెడ్డి, కొల్లూరు మల్లేశం, సొప్పరి భాగ్యమ్మ, బోలగాని అశోక్, జీవిలికపల్లి గణేష్, బీరకాయల మధు, జివిలికపల్లి పాండు, రేగు పాండు, మెట్టు యాదయ్య పిట్టల కర్ణాకర్, సొప్పరి సోమలు, రాపాక ఉమా, సుదగాని వెంకన్న ,శనిగరం భాగ్యమ్మ, పైళ్ల రాంరెడ్డి, ముస్కో మల్లారెడ్డి, సూర్యనారాయణ, బీస రాజయ్య, ఏఐటిసి మార్బుల్ సంఘం నాయకులు బోళ్ళ వెంకటేశు, వంగ అశోకు, పులగం నవీన్, తదితరులు పాల్గొన్నారు

## ఆలేరు అభివృద్ధి ఎమ్మెల్యే ధ్యేయం

*తుర్కపల్లి ,డిసెంబర్ 26 ప్రభాతవార్త*

ఆలేరు అభివృద్ధియే ఎమ్మెల్యే ధ్యేయమని జిల్లా కాంగ్రెస్ నాయకుడు ఎరుకల వెంకటేష్ గౌడ్ అన్నారు .గురువారం దత్తాయపల్లి గ్రామం నుండి ఇబ్రహీంపూర్ గ్రామం వరకు ప్రారంభమైన రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యంతో పది సంవత్సరాల కాలంలో కానీ పనులన్నీ ప్రజా పాలనలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఒక సంవత్సరం కాలంలోనే ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని అన్నారు.

## రాజపేట మండలంలోని అంగన్వాడీ కేంద్రాలలో తీగ లాగితే డొంక కదలనుందా

**లబ్ధిదారుల సంఖ్య, పోషకాహార పంపిణీ, రిజిస్టర్ల నమోదుపై అనుమానం**

*రాజాపేట, డిసెంబర్ 26 ప్రభాతవార్త*

రాజపేట మండలంలోని 42 అంగన్వాడి కేంద్రాలలో ప్రభుత్వం నుండి సరఫరా అవుతున్న పోషకాహార పదార్థాలు పక్కదారి పడుతున్నాయా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పుట్టగూడెం అంగన్వాడీ కేంద్రం బాలామృతం పక్కదారి పట్టిన విషయం ఎస్ఓటి పోలీసుల ద్వారా జిల్లా కలెక్టర్ నిర్ధారణ చేసుకొని టీచర్ ను సస్పెండ్ చేయగా మిగతా అంగన్వాడీ కేంద్రాలలో నిర్వాణ ఇలాగే ఉండొచ్చునని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పుట్టగూడెం అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సిడిపిఓ స్వరాజ్యం తనిఖీ చేయగా నిర్వహణ లోపాలు ఉన్నాయని గుర్తించి నివేదికను కలెక్టర్ కు అందజేశారు. ఇదే తరహాలలో బొందుగుల, రాజపేట 2 సెక్టార్ల లోని 42 అంగన్వాడి కేంద్రాలు త్వరలోనే తనిఖీలు చేసి తప్పులున్నచోట్ల చర్యలు తీసుకోనున్నట్లు సిడిపివో చెప్పారు. రాజపేట మండలానికి ఇద్దరు సూపర్వైజర్లు ఉన్నప్పటికీ పర్యవేక్షణ లోపం వల్ల వారి సహకారంతో పొరపాట్లు జరిగే అవకాశాలు ఉన్నాయని పలువురు భావిస్తున్నారు. చిన్నపిల్లలకు, విద్యార్థులకు, గర్భిణీలకు, బాలింతలకు అందజేసే పోషకాహారం తప్పుడు లెక్కలతో దుర్వినియోగం అవుతున్నట్లు పుట్టగూడెం అంగన్వాడి కేంద్రంలో జరిగిన విషయంపై పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఆహార పదార్థాల పక్కదారి విషయంపై సూపర్వైజర్లపై కూడా కొందరు అనుమాన వ్యక్తం చేస్తున్నారు. చిన్నారులు విద్యార్థులు గర్భిణీలు బాలింతల సంఖ్య పంపిణీ రిజిస్టర్ల నమోదు విషయాలు నిర్లక్ష్యంగా కొనసాగుతున్నట్లు తెలిసింది.

## ఘనంగా సిపిఐ శతాజయంతి ఉత్సవాలు

*రాజాపేట, డిసెంబర్ 26 ప్రభాతవార్త.*

రాజపేట మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సంద ర్భంగా గురువారం శత జయంతి ఉత్స వాల్లో భాగంగా రాజపేట పట్ట ణం లో రైతులు కార్మికులు బడుగు బలహీన వర్గాలు కలిసి ఎర్రజెండాను ఎగురవేశారు. 1925 నుండి ఇప్పటివరకు కమ్యూనిస్టు పార్టీ చేసిన పోరాటాలను వివరిస్తూ రైతు సంఘం నాయకులు కొల్లూరి రాజయ్య రాజపేట మండల పార్టీ కార్యదర్శి సిగుళ్ల లింగం మాట్లాడినారు. 30వ తేది ఉమ్మడి నల్లగొండ జిల్లాలో జరిగే బహిరంగ సభకు రాజపేట మండలం నుండి గ్రామ గ్రామాల నుండి అధిక సంఖ్యలో కార్మికులు రైతులు హమాలీలు అధిక సంఖ్యలో పాల్గొని రాజపేట మండల ప్రాంతంలో గల సమస్యలను బహిరంగ సభలో నాయకత్వానికి తెలియపరుస్తూ ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దయ్యాల సిద్ధులు, అమాలి కార్మికులు పాల్గొన్నారు.






## గూడూరులో వేం జన్మదిన వేడుకలు

*గూడూరు, డిసెంబర్ 26, ప్రభాతవార్త*

ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీలోని రెండు వర్గాల ఆధ్వర్యంలో గురువారం వేరువేరుగా నిర్వహించారు. పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్ కట్‌చేసి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎం రమేష్‌చందర్‌రెడ్డి, వాంకుడోతు కొమ్మాలు, మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లుతో పాటు బీరం శ్రీపాల్‌రెడ్డి, రసూల్, యాకయ్య, స్వామి, శ్రీనివాస్, సతీష్‌రావు, మార్కెట్ వైస్ చైర్మన్ నరేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా పట్టణంలోని ఏపూరు శ్రీనివాసరెడ్డి కాంప్లెక్స్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, మాజీ ఎంపిపి రమేష్‌నాయక్‌ల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఏపూరు రవీందర్‌రెడ్డి, నూనావత్ రాధ, అమరేందర్‌రెడ్డి, ఎండి యాకుబ్‌పాషా, పెసరి శివ, కుమారస్వామి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## శాలివాహనులకు ఉద్యోగ ఉపాధి కల్పించాలిఎమ్మెల్సీ కవితను కోరిన శాలివాహనులు

*మోటకొండూర్ ప్రభాతవార్త డిసెంబర్ 26*



శాలివాహనులకు ఉద్యోగ ఉపాధి రాజకీయాలలో అవకాశం కల్పించాలని చట్ట సభలో చర్చించాలని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా శాలీవాసన యువజన నాయకులు జివిలికపల్లి వెంకటేష్ కలసి కోరారు.తెలంగాణ రాష్ట్రంలో మరుగున పడుతున్న కుమ్మరి శాలివాహన వృత్తిని గ్రామాలలో గ్రామ దేవతల పూజారులు, కుమ్మరి శాలివాహనులకు ఉపాధి లేకుండా పోతుందని , బోనాల జాతరలో మట్టికుండలలోవండిన నైవేద్యాన్నిఅమ్మవారికి పెట్టాలని శాసనమండలిలో మాట్లాడాలని కోరారు. అనంతరం యాదాద్రి లక్ష్మీ నరసింహ్మా స్వామి ప్రసాదం అందజేశారు.ఈ కార్యక్రమంలో దూగుట్ల నరేష్, నిమ్మలూరి శ్రీనివాస్, రేపాక రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## పెద్ద గట్టు జాతర కు ఏర్పాట్లు చేస్తాం

*ప్రభాతవార్త, నడిగూడెం( సూర్యాపేట)*

తెలంగాణ లో రెండవ అతిపెద్ద జాతరగా గుర్తింపు పొందిన దురాజ్ పల్లి పెద్దగట్టు జాతరకు ప్రభుత్వ పరంగా అన్నిరకాల ఏర్పాట్లు చేస్తామని తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. పెద్ద గట్టు ఆలయానికి చైర్మన్ ను త్వరలోనే నియమిస్తామని చెప్పారు. ఫిబ్రవరి నెల 16 వ తేది నుండి 20 వ వరకు జరిగే లింగమంతుల స్వామి జాతరకు పెద్దసంఖ్యలో వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. గురువారం నాడు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన పెద్దగుట్ట ఆలయాన్ని సందర్శించి, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గుట్టపై పరిసరాలలో జాతర సందర్భంగా చేయవలసిన ఏర్పాట్లపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, ఎస్పి ఇప్పటికే జాతర జరిగే ఆలయాన్ని సందర్శించారని, పర్యాటక శాఖ కార్పొరేషన్ చైర్మన్ గా తాను గుట్ట అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి 10 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలని కోరినట్లు చెప్పారు. ఇప్పటికే జాతరకు చేయవలసిన ఏర్పాట్లపై జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సిఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడినట్లు చెప్పారు. గతంలో బిఆర్ ఎస్ పాలనలో గుట్ట వద్ద జాతర సమయంలో నిధులు మంజూరు చేసి, హడావుడిగా కొన్ని పనులు చేసి బిఆర్ ఎస్ పార్టీ నాయకులు ప్రభుత్వ నిధులు స్వాహా చేశారని అన్నారు. గుట్టపైకి వాహనాలు వెళ్లడానికి రోడ్డు నిర్మాణం చేస్తామని చెప్పారు. తాము గుట్ట వద్ద శాశ్వత నిర్మాణాలు చేస్తామని తెలిపారు. గుట్ట పైన భక్తులు రాత్రి పూట నిద్ర చేయడానికి కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేస్తామని చెప్పారు. దేవాలయం పైన పూజారులు నివాసం వుండెలా రెసిడెన్షియల్ క్వార్టర్ల నిర్మాణం చేస్తామని, భక్తులకు మరుగుదొడ్లు, స్నానపు గదుల నిర్మాణం చేస్తామని చెప్పారు.

# అడవి గ్రామలకు అడ్డగోలు రోడ్లు!!

**మొరంపోశారు తారు**

**పోయడం మరిచారు**

**అవస్థలుపడుతున్న గిరిజన ప్రజలు**

**పట్టించుకోని ఆర్ అండ్ బి**

**అధికారులు**

**పత్తాలేని రోడ్డు కాంట్రాక్టర్**



*తాడ్వాయి ప్రభాతవార్త(డిశంబర్ 26)*

ఏజెన్సీ లోని అటవీగ్రామాలకు అడ్డగోలురోడ్లను వేసిచేతులుదులుపుకుంటున్నారు. ఈక్రమంలో మండలంలోని లింగాలకు కొడిశలనుంచి కోట్లరూపాయలను ప్రభుత్వం మంజూరిచేసి మూడేండ్లుకావస్తుంది. మొరంపోసి కాంట్రాక్టర్ తారుపోయకుండా వదిలేశారు. ఆరునెలలుకావస్తుంది. పోసిన మొరంను కూడరోలింగ్ చేయలేదు వాహనాలు పోతుంటే అదుపుతప్పి పడుతున్నాయి. పెద్దవాహనాలు పోయెదుంటె దుమ్ములేసి వెనుకవచ్చేవాహనాలకు ఇబ్బందికరంగ ఉందంటున్నారు ఇప్పటికి మూడుదపాలుగ ప్రమాదాలు జరిగాయి. రెండుసార్లుజరిగినప్రమాదాలలో ఇద్దరు దుర్మరణం చెందారు. రోడ్డుపనులను ఆర్ అండ్ బి శాఖఅధికారులు కూడరోడ్డుపనులను ఏమాత్రం పట్టించు కోవడంలేదని, గిరిజనప్రజలు ఆరోపిస్తున్నారు. కొడిశలనుంచి లింగాలదాక అడ్డగోలు రోడ్డుచేయడం, ఎవరుపట్టించుకోక పోవడం పరిపాటిగ జరుగుతుంది. రోడ్లపనులు అడ్డగోలుగ చేసి ,దాన్ని వదిలివేసి వేరె గ్రామంలో మరొకరోడ్డును చేస్తున్నారు. అదికారులుసైతం ప్రజలకు కావలసిన సమస్యలను పట్టించుకోవడం లేదు. పర్సంటేజీలు ముట్టజెప్పె కాంట్రాక్టర్లకు మద్దతుగ చేతులు కలిపిప్రజాసమస్యలను పట్టించుకున్న దాకలాలు కనుమరుగు చేస్తున్నారు. ఇందుకు లింగాలరోడ్డునే చెప్పవచ్చును. ఇదేమిటని అడిగేందుకు కూడఅందుబాటులో కూడలేరని గిరిజం ప్రజా ప్రతినిధులు ఆరోపిస్తున్నారు. పస్రానుంచి లింగాలకు వెల్లె రోడ్డును రెండుబిట్లుగా ఇద్దరుకాంట్రాక్టర్లు పనులుపట్టారు. ఒడ్డుగూడెంనుంచి కొడిశలదాక రోడ్డుపనులుపూర్తయినాయి. కొడిశలఅవతల నుంచిలింగాలదాక అడ్డగోలుగ చేసివదలాడు. ఈరోడ్డుప్రదానంగా మారింది. 25గ్రామాలప్యణికులు లింగాలరోడ్ ద్వారనే ప్రయణంచేస్తారు. మేడారంమినిజాతర వరకైనపూర్తవుతుందో లేదొఅనెవిదంగా ఉందంటున్నారు. మినిజాతరకు ఖమ్మం, ఇల్లందు, దామెరతోగు నర్సంపే టఏరియాల నుంచివేలాదివాహనాలలో భక్తులు వెల్లుతారు.

## ఘనంగా గ్రోమోర్ రైతు సంబురాలు

**-సీనియర్ కంపెనీ అసోసియేషన్ వైస్ ప్రసిడెంట్ భాస్కర్‌రెడ్డి**

*మహబూబాబాద్,డిసెంబర్26,ప్రభాతవార్త:*

మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలో గ్రోమోర్ రైతు సంబురాలు నిర్వహించారు. కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారిచే గత సంవత్సరం నిర్వహించిన గ్రోమోర్ రైతు సంబరాల్లో భాగంగా కోరమండల్ ఉత్పత్తులు 20 20 0 13, 1620013 సంబందించి డ్రాలో ఓటాయి గ్రామానికి చెందిన రైతు మాలోతు గణేష్‌కు బుల్లెట్ బైక్ వరించింది. ఈ సందర్భంగా స్థానిక ఆర్.సి కన్వెన్షన్‌లో జరిగిన కార్యక్రమంలో కంపెనీ సీనియర్ అసోసియేషన్ వైస్ ప్రసిడెంట్ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ రైతుకు సంబందిచిన నాణ్యమైన ఉత్పత్తులతో పాటు నూతన సాంకేతికతను ఊకడా రైతుకు అందుబాటులోకి తీసుకొచ్చమాన్నారు. అదేవిధంగా రైతులు సులభంగా మందు పిచికారి చేసేందుకు డ్రోన్ సేవలను, నాన్ డిఎపి కూడా అందుబాటులోకి తెచ్చామన్నారు. అనంతరం కంపెనీ సీనియర్ అసోసియేషన్ వైస్ ప్రసిడెంట్ భాస్కర్‌రెడ్డి, జోనల్ మేనేజర్ సుజన్ కుమార్‌లు రైతుకు బుల్లెట్ బండిని అందజేశారు. రైతు గణేష్ మాట్లాడుతూ బుల్లెట్ బండిని బహుమానంగా పొందడంతో ఆనందం వ్యక్తం చేశారు. నరేష్, వినోద్, డీలర్ వెంశెట్టి సోమయ్య, పబ్బ శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.



## శివారు ప్రాంతాలే అడ్డాలు

**ఎక్కడబడితే అక్కడే మద్యం సేవించడం**

**పలువురికి ఇబ్బందులు**



*నడికూడ,ప్రభాతవార్త:*

శివారు ప్రాంతాలు అసాంఘీక కార్యకాలాపాలకు అడ్డాగా మారుతున్నాయి.నడికూడ,పరకాల మండల పరిది శివారుల్లో కొన్ని చోట్ల సాయంత్రం అయిందంటే మందు పార్టీలు ఫుల్‌గా కొనసాగుతున్నాయి. భహిరంగ ప్రదేశాల్లో అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరిస్తున్నా కొందరి ఆగడాలు ఆగడం లేదు.గ్రామాల శివారుల్లో ఉన్న చిన్న చిన్న గుట్టలు,కల్వర్టులు అడ్డాలుగా మార్చుకొని మద్యం సేవిస్తుంటారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కొందరు ఎక్కడ బడితే అక్కడే బండి ఆపుకొని మద్యం తాగి ఖాళీ సీసాలు పడేస్తుంటారు.తాగిన తర్వాత కాళీ సీసాలు వ్యవసాయ భూముల్లో వేయడం రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.దుక్కి దెన్నేటపుడు, పొలంలో సాగు చేసేటపుడు అవి రైతులకు,రైతు కూలీలకు గ్రుచ్చుకొని గాయాలవుతుంటాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు నడికూడ మండలం నుండి చౌటుపర్తికి వెళ్లే దారిలో ఉన్న గుట్ట మందు బాబులకు మద్యం సేవించడానికి అనుకూలంగా ఉండడంతో గుట్ట చుట్టు తిష్ట వేస్తున్నారని పలువురు చెబుతున్నారు.అంతే కాకుండా మండలాల నుండి గ్రామాలకు వెళ్లే దారుల్లో కల్వర్టుల మీద కూర్చొని మద్యం సేవిస్తూ,సిగరెట్లు తాగుతూ కొందరు హల్‌చల్ చేస్తూ ఉండడం ప్రయాణీకులకు ఇబ్బందులు కలుగుతున్నాయని కొందరు ప్రయాణీకులు చెబుతున్నారు.దీంతో మహిళలు కూడా ఇబ్బందులు పడుతున్నారు. పరకాల మండలం వెల్లంపల్లి నుండి నర్సక్కపల్లికి వెళ్లే దారిలో ఉన్న నేతాని కుంట కల్వర్టు సాయంత్రం అయిందంటే మందు బాబులకు అడ్డాగా మారుతుంది.అంతే కాకుండా గ్రామ శివారుల్లో కొన్ని చోట్ల యువత అసాంఘీక కార్యకాలాపాలకు పాల్పడుతున్నట్లుగా పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎక్కువగా యువత మద్యంకు,మత్తు పదార్థాలకు అలవాటు పడి పెడదారి పడుతున్నారని అధికారులు నిఘా పెంచాలని పలువురు కోరుతున్నారు.

## మాయదారి పూతల పురుగుల మళ్ళీ వచ్చిందిరో..!

(మొదటి పేజీ తరువాయి..)

వారానికి రెండు రోజులు పిచికారి చేసినప్పటికి తెగుళ్ల తగ్గక పోవడంతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. మిర్చి పంటకు కింది ముడుత పై ముడుత తెల్లదోమ, పచ్చదోమలతో పాటు ఎర్ర నల్లి, పచ్చపురుగు లద్దెపురుగు లాంటి చీడపీడలు వస్తుంటాయి. దీంతో పాటు వేరుకుల్లు రావడంతో చట్లన్ని ఎండిపోతుంటాయి. అయినప్పటికి మిర్చి పండిస్తే అధిక రేటు పలికి లాబాలు వస్తాయనే ఆశతో రైతులు విపరీతంగా పురుగుమందులు పిచికారి చేస్తున్నారు. అయితే గత రెండు సంవత్సరాల నుంచి పూతల పురుగుతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ పురుగు నివారణ కోసం పడారిని పాట్లు పడుతూ రెండు మూడు



రోజులకు ఒకసారి ధర గల్ల మందులు పిచికారి చేస్తున్నారు. మల్టీ నేషనల్ కంపెనీలకు చెందిన గ్రాసియా సిస్మెట్ బెనివియా, మిసైల్ లాంటి అధిక ధర కలిగిన మందులను పిచికారి చేసినప్పటికి ఏమాత్రం లాభం లేకుండా పోతుంది. గత ప్రభుత్వంలో డిల్లీ, బెంగుళూరు, హైదరాబాద్‌కు చెందిన శాస్త్రవేత్తలు నర్సంపేట ప్రాంతంలోని మిర్చి తోటలను పరిశీలించి పురుగులను సేకరించి టెస్టు చేసి పురుగు నివారణ అసాధ్యమని పంట మార్పిడే శరణ్యమని చెప్పినప్పటికి రైతులు మాత్రం మిర్చి సాగును వీడటం లేదు. ఈ సంవత్సరం కూడా నర్సంపేట డివిజన్ వ్యాప్తంగా 7226 ఎకరాలలో మిర్చి పంటను సాగు చేశారు. మండలాల వారిగా చూస్తే నర్సంపేట 2200



ఎకరాలు, దుగ్గొండి 1137, నల్లబెల్లి 2200, ఖానాపురం 400, చెన్నారావుపేట 1277, నెక్కొండ 162 ఎకరాల్లో సాగు చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే నర్సంపేట డివిజన్‌లో సన్న మిర్చితో పాటు దొడ్డు మిర్చి(చపాటా) సాగు చేస్తుంటారు. ఈ మిర్చికి అంతర్జాతీ మార్కెట్‌లో మంచి ధర పలకడం వల్ల రైతులు సన్న మిర్చితో పాటు దొడ్డు మిర్చి కూడా సాగు చేస్తుంటారు. గత సంవత్సరం దొడ్డుమిర్చికి క్వింటాకు రూ.లక్ష పైగా పలకడంతో సన్నరకం తేజాకు క్వింటాకు రూ.25వేల నుంచి 35వేల వరకు ధర పలకడం వల్ల ఈ సంవత్సరం కూడా మంచి రేటు వస్తుందనే నమ్మకంతో మిర్చి పంటలను సాగు చేశారు. గత సంవత్సరం మొదట్లో ధర ఉన్నప్పటికి చివరికి ధర పడిపోవడంతో రైతులు తమ దిగుబడులను కోల్డ్ స్టోరేజిలో దాచారు. ఈ సంవత్సరం కూడా ఇప్పటి వరకు ధర లేనందున కోల్డ్ స్టోరేజ్‌లలో నిల్వలు అలాగే ఉండటం, ప్రస్తుతం పంట చేతికి వచ్చే పరిస్థితులు నెలకొన్నాయి. ప్రస్తుతం సన్న మిర్చికి క్వింటాల్‌కు కేవలం రూ.10 నుంచి 15వేలు మాత్రమే ఉండటం, దొడ్డుమిర్చికి సైతం క్వింటాల్‌కు 20వేలు దాటక పోవడంతో రైతులకు పెట్టుబడి వచ్చే పరిస్థితులు కనిపించడం లేదు. రైతులు ఏమాత్రం వెనుకాడక పంటలను రక్షించుకోవడం కోసం ఇప్పటికే ఒక్కో ఎకరాకు రూ.లక్ష పెట్టుబడి పెట్టారు. ఈ విధంగా రైతులు మిర్చి పంట సాగుతో ప్రతి కూల పరిస్థితులు ఎదుర్కొంటూనే ఉన్నారు. రైతులను ఆదుకోవాల్సిన అధికారులు, ప్రజాప్రతినిధులు ఏమాత్రం పట్టించుకోక పోవడంతో పరిస్థితులు తారుమారయ్యే అవకాశం కనిపిస్తుంది. పెట్టిన పెట్టుబడి రాక అప్పుల్లో కూరుకుపోయే పరిస్థితులు దాపురిస్తున్నాయి. రాష్ట్రంలోనే మిర్చి పంట సాగుకు పేరుగాంచిన నర్సంపేట డివిజన్‌లో తెలంగాణ ప్రభుత్వంలో మిర్చి పరిశ్రమ కేంద్రం ఏర్పాటు చేస్తామని రైతులు పండించే సుగుంద ద్రవ్యాల పంటలకు మంచి లాభాలు వస్తాయని ఆశ పెట్టారే కాని మిర్చి పరిశోధన కేంద్ర నిర్మాణం నేడు ఊసే లేదు. ప్రతి సంవత్సరం మిర్చి సాగుతో సతమతం అవుతున్న రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు. స్థానిక మార్కెట్‌లో ధర లేకపోవడం వల్ల రైతులు తమ మిర్చిని అంతర్జాతీయ మార్కెట్ అయిన ముంబాయి, అహ్మదాబాద్, గోండ్యానా, డిల్లీ తదితర ప్రాంతాలకు తరళిస్తుంటారు. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లలో కూడా ధరలు పడిపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుడుతున్నారు.

